
జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :140 పేజీలు 8 వెల : 5 గురువారం 26 ఫిబ్రవరి 2026

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను
జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్
UM TV
Contact : 94401 40418, 63038 17489







## వేంపల్లె నందీశ్వరాలయంలో ప్రతిష్ఠ

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వైఎస్ జగన్

2లో..

### వెలిగొండ పూర్తి కాకుండానే

# రజగన్ రిబ్బన్ కట్

- పనులు పూర్తయ్యాయని దొంగమాటలతో మోసం
- వెలిగొండ పూర్తి చేసి రైతుల కష్టాలు తీరుస్తా
- పనిచేసే ప్రభుత్వాని అండగా ఉండాలి
- ఇచ్చిన మాట ప్రకారం మార్కాపురం జిల్లా చేశా
- వెలిగొండ ప్రాజెక్టు పనులు పరిశీలించిన చంద్రబాబు

వెలిగొండ ప్రాజెక్టు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. మార్కాపురం జిల్లా ప్రజలు తనకు ఘనస్వాగతం పలికారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల ఏపీకి పూర్వ వైభవం వస్తుందని వ్యాఖ్యానించారు.


2లో..

వెలిగొండతో 4 లక్షల ఎకరాలకు పైగా సాగులోకి వస్తాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులపై చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. బుధవారం దోర్నాల మండలం గంటవానిపల్లి వద్ద వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులని పరిశీలించారు.

### బడికోసం మాస్టారు కృషి

# అభినందనీయం

అమరావతి: కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం సగరపేటలో మోడల్ ప్రైమరీ స్కూల్ ఎస్జీటీ పీవీవీ. సత్యనారాయణ మాస్టారు బడి బాగు కోసం చేస్తున్న కృషి అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రశంసలు కురిపించారు. సొంత నిధులు దాదాపు రూ. 10 లక్షలు, దాతల విరాళాలు రూ. 1.80 లక్షలతో కార్పొరేట్ స్కూలుని తలదన్నేలా తీర్చిదిద్ది స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. క్లాసు రూమ్‌లో టైల్స్, గ్రౌండ్ ఫ్లోరింగ్, పెయింటింగ్, వాల్ రైటింగ్, కాంపౌండ్ వాల్ రంగులతో కొత్తందాలు సంతరించుకునేలా చేశారని కీర్తించారు. నాలుగు కంప్యూటర్లతో డిజిటల్ క్లాస్ రూం, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని పేర్కొన్నారు.



### ఇంటర్ పరీక్షలకు సైబరాబాద్ పోలీసుల

# పటిష్ట బందోబస్తు

ప్రత్యేక పోలీస్ బృందాలతో విద్యార్థులకు సహకారం



2లో..

### 8వ తరగతి పాఠ్యాంశంలో

# 'న్యాయవవస్థలో అవినీతి'

పాఠ్యాంశంపై తీవ్రంగా స్పందించిన సుప్రీంకోర్టు

వెంటనే తొలగిస్తామని ప్రకటించిన కేంద్రం



2లో..

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

## ఆర్థిక మూలాలు పెంచేలా చేయాలి

హైదరాబాద్:పాడి పరిశ్రమ పరిపూర్ణంగా ముందుకు సాగితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం అని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించేలా నివేదికలు తయారు చేయండని మంత్రి సూచించారు. ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వ పథకాలను రూపొందించాలన్నారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి హర్యానా, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల మోడల్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పశుసంవర్ధక, పాడి పరిశ్రమలో ఏం చేస్తే సక్సెస్ అవుతామో అధ్యయనం చేయాలన్నారు. ఆరోగ్యకరమైన తెలంగాణను నిర్మిస్తేనే భవిష్యత్ బాగుంటుందని, అందుకోసం స్వచ్ఛమైన పాలు, బలమైన పోషకాలు ఉన్న చికెన్, మటన్, చేపల ఉత్పత్తి చేయాలన్నారు. ఉన్నతాధికారులు, అధికారులు సమన్వయం చేసుకుంటూ బాధ్యతతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని సూచించారు. ఆర్థిక స్వావలంబన లభించే పథకాలను రూపొందించి అమలుచేద్దాం అని అన్నారు.
తెలంగాణకు ఆర్థిక మూలాలు పెంచేలా పశుసంవర్ధకశాఖను అభివృద్ధి పరచాలని మంత్రి వాకిటి శ్రీహరి అధికారులకు దిశానిర్దేశర చేశారు. . కొత్త ఆలోచనలతోనే పశుసంవర్ధక శాఖలో మార్పులు తీసుకురాగలమని మంత్రి వాకిటి శ్రీహరి ఆశాభావం వ్యక్తం చేశారు. పాడి పరిశ్రమ పరిపూర్ణంగా ముందుకు సాగితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని వివరించారు. బడ్జెట్‌లో నిధులు ఎన్ని కేటాయించారనేది కాకుండా ఎంతమేరకు ఖర్చు చేశామనే ఆలోచన చేసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. బ్జడెట్ లో అధిక నిధులు కేటాయించేలా నివేదికలు తయారు చేయాలని అధికారులను మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించారు. ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వ పథకాలను రూపొందించాలని మంత్రి సూచించారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి హర్యానా, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల మోడల్‌ను ఆదర్శంగా తీసుకొని రాష్ట్రంలో పథకాలను డిజైన్ చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. పశుసంవర్ధక, పాడి పరిశ్రమలో ఏం చేస్తే సక్సెస్ అవుతామో అధ్యయనం చేయాల్సిన అవసరముందన్నారు. ఆరోగ్యకరమైన తెలంగాణను నిర్మిస్తేనే భవిష్యత్ బాగుంటుందని మంత్రి వాకిటి శ్రీహరి అభిప్రాయపడ్డారు. అందుకోసం స్వచ్ఛమైన పాలు, బలమైన పోషకాలు ఉన్న చికెన్, మటన్, చేపల ఉత్పత్తి రాష్ట్రంలో జరుగాలని మంత్రి శ్రీహరి అన్నారు. ఉన్నతాధికారులు, అధికారులు సమన్వయం చేసుకుంటూ బాధ్యతతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని మంత్రి వాకిటి స్పష్టం చేశారు.పాడి రంగానికి సంబంధించి అన్ని అంశాలు బ్జడెట్‌లో పొందుపరచాలని, పాల ఉత్పత్తి, అందుకావాల్సిన మౌలిక సదుపాయాలు, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి శ్రీహరి అన్నారు. పాడి పరిశ్రమ బలోపేతం, సమన్వయం కోసం ఐఏఎస్ స్థాయి అధికారిని నియమించుకోవాలని, దానివల్ల పాల ఉత్పత్తిని పెంచుకోవొచ్చని మంత్రి వాకిటి శ్రీహరి ఆశాభావం వ్యక్తం చేశారు. వెటర్నరీ సంస్థల్లో మౌలిక సదుపాయాలు, ఉద్యోగుల సంక్షేమం వంటి అంశాలకు కూడా బ్జడెట్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం పశు వులకు టీకాలు, ఔషధాల సరఫరా జరిగేలా, దానికి బ్జడెట్‌లో కేటాయింపులు ఉండాలని అధికారులకు మంత్రి వివరించారు. గతంలో లాగా కాకుండా పశుసంవర్ధక శాఖను బలోపేతం చేయాలని మంత్రి అధికారులకు వివరించారు. ఈసమీక్ష సమావేశంలో రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ, మత్స్య శాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్ ఈంఅ, డైరెక్టర్ గోపీ, డెయిరీ డెవలంప్‌మెంట్ ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, పివి నర్సింహారావు వెటర్నరీ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డా.జ్ఞానప్రకాశ్, ఉన్నతాధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.


## సొంత భవనాల్లో రెవెన్యూ కార్యాలయాలు

హైదరాబాద్: ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శక పరిపాలన అందించాలనే లక్ష్యంతో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సచివాలయంలోని తన కార్యాలయంలో బుధవారం రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి పొంగులేటి అ÷-దదె భవనాల్లో కొనసాగుతున్న తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల గురించి ఆరా తీశారు. రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను ఆధునికీకరించి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. మొదటి దశలో.. అద్దె భవనాల్లో కొనసాగుతున్న 60 తహసీల్దార్ కార్యాలయాలు, 5 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. రెండో విడతలో.. శిథిలావస్థలో ఉన్న 170 ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలను నిర్మిస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండేట్లు డిజైన్ చేయనున్నట్లు తెలిపారు.
ముఖ్యమంత్రితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని వివరించారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందని పేర్కొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు సైబరాబాద్ పోలీసుల పటిష్ట బందోబస్తు

**ప్రత్యేక పోలీస్ బృందాలతో విద్యార్థులకు సహకారం**

హైదరాబాద్:ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పరీక్షల నిర్వహణకు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు అవసరమైన సాయం అందిస్తున్నారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 11 పరీక్షా కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ప్రతి కేంద్రం వద్ద పోలీస్ సిబ్బందిని నియమించి భద్రతా ఏర్పాట్లు చేశారు. ఆలస్యంగా వచ్చిన విద్యార్థులు లేదా తప్పుడు అడ్రస్‌తో వేరే కేంద్రానికి చేరుకున్న వారిని వెంటనే గుర్తించి, పోలీస్ వాహనాల ద్వారా సంబంధిత పరీక్షా కేంద్రాలకు చేర్చారు. ఇప్పటివరకు దాదాపు నలుగురు విద్యార్థులను సైబరాబాద్ పోలీసులు సరైన పరీక్షా కేంద్రాలకు చేర్చారు. పరీక్షల బందోబస్తును పరిశీలించేందుకు కుత్బుల్లాపూర్ ఏసీపీ బాల గంగిరెడ్డి కేంద్రాలను సందర్శించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన భద్రతతో పాటు సహాయక చర్యలు కొనసాగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఇంటర్ పరీక్షల సందర్భంగా పేట్‌బషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ విజయ్ వర్ధన్ బందోబస్తు సిబ్బందిని సమీక్షించి, పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పోలీసుల తక్షణ సాయానికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.



## కుమ్మెర ఘటన మానవత్వానికే మచ్చ



ఆగ్రహించారు. ఈ దారుణానికి పాల్పడిన వారు ఎంతటి వారైనా శిక్ష పడాల్సిందేనని హెచ్చరించారు. పసిగుడ్డ ముఖం చూసి తండ్రిని వదలిపెట్టమని ప్రాధేయపడ్డ.. వదలకుండా కాలితో ఆ పాపను తన్నితే చనిపోయింది. యూనిఫామ్‌కి విలువ లేకుండా హంతకులను కాపాడే ప్రయత్నం పోలీసులు చేస్తున్నారు. రెండు నెలల పసిగుడ్డుకు కులం తెలుసా..?, మనుషులను చిన్నచూపు చూసి దర్శనానికి రానివ్వకుండా చేయడం ఘోరం. హంతకులు ఎవరైనా.. ఏ పార్టీవారైనా కచ్చితంగా శిక్షించాల్సిందే. ఈ ఘటనకు కారణమైనా ఎనిమిది మందిని అరెస్టు చేయాల్సిందే. శిక్షపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ ఘటనపై స్పందించాలి. బాధిత కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాల్సిందే. పొత్తిళ్లలోని పసిగుడ్డును హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాల్సిందే. న్యాయం జరిగేదాకా పోరాటం ఆపకండి. దుర్మార్గులను శిక్షించేదాకా వదిలిపెట్టొద్దు. ఈ ఘటనకు కారణమైనా ఎనిమిదిమందిపై హత్యానేరం మోపకపోతే శాసనసభలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీస్తాం. బాధిత కుటుంబాన్ని కంటికి రెప్పల కాపాడుకుంటాం. కులం, మతం లేదు.. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా మేం అండగా ఉంటాం' అని కేటీఆర్ భరోసా కల్పించారు.

## వెలిగొండ పూర్తి కాకుండానే రజగన్ రిబ్బన్ కట్



మార్కాపురం:జగన్ హయాంలో వెలిగొండ ప్రాజెక్టు పనులను నిర్లక్ష్యంగా వదిలేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెలిగొండ పనులు పూర్తి అయ్యాయని జగన్ దొంగ మాటలు చెప్పారని ఎద్దేవా చేశారు. పనులు పూర్తికాకుండానే జగన్ రిబ్బన్ కటింగ్ చేశారని సెటైర్లు గుప్పించారు. ఇక్కడి రైతులు సాగునీరు లేకుండా అనేక ఇబ్బందులు పడ్డారని చెప్పుకొచ్చారు. వెలిగొండ ప్రాజెక్టు వల్ల మార్కాపురం జిల్లాకు అనేక లాభాలు ఉన్నాయని వివరించారు. బుధవారం మార్కాపురం జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. వెలిగొండ ప్రాజెక్టు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. మార్కాపురం జిల్లా ప్రజలు తనకు ఘనస్వాగతం పలికారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల ఏపీకి పూర్వ వైభవం వస్తుందని వ్యాఖ్యానించారు. పోలవరం జిల్లా ఇస్తానని చెప్పానని.. మాట నిలబెట్టుకున్నా నని, అలాగే మార్కాపురం, మదనపల్లె జిల్లాలు ఇచ్చామని స్పష్టం చేశారు. రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే అందరూ సహకరించాలని కోరారు. ఏపీకి మేలు చేసేందుకే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, తాను కలిశామని ప్రస్తావించారు. అరకు నుంచి ప్రకాశం జిల్లా వరకు కూటమిదే హావానని చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లో ఒంగోలు, మార్కాపురం జిల్లాలో నూరుశాతం స్ట్రైక్‌రేట్ ఇవ్వాలని పిలుపునిచ్చారు. మార్కాపురం జిల్లా చేస్తానని చెప్పా.. మాట నిలబెట్టుకున్నానని తెలిపారు. మదనపల్లెకు కూడా న్యాయం చేస్తానని చెప్పా.. చేశానని ప్రస్తావించారు. మూడు వరాలు ఇచ్చేందుకు మార్కాపురం వచ్చానని తెలిపారు. 1995లో మార్కాపురం ప్రజల కష్టాలు తాను చూశానని గుర్తుచేశారు. వెలిగొండ ప్రాజెక్టుతో రైతుల జీవితాలు బాగుపడతాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 2014 నుంచి 2019 మధ్య వెలిగొండ పనులను పరుగులు పెట్టించామని చెప్పారు. మార్కాపురం వెనుకబడిన ప్రాంతమని.. 1996 మార్చి 5వ తేదీన ఈ ప్రాంతానికి వచ్చానని.. ఎక్కడ చూసినా ఫ్లోరైడ్ నీళ్లు కనిపించేవని గుర్తుచేశారు. తమకు శ్రీశైలం నీళ్లు కావాలని ఆనాడు ప్రజలు అడిగారన్నారు. కృష్ణా జలాలు తీసుకొస్తానని ఆరోజు మాట ఇచ్చానని.. వెలిగొండకు ఫౌండేషన్ తానే వేశానని.. పూర్తిచేసే అవకాశం తనకే వచ్చిందని పేర్కొన్నారు. ఒట్టి మాటలు చెప్పి మోసం చేయడం తనకు రాదని చెప్పుకొచ్చారు. 2014 వరకు వెలిగొండ పనులు నత్తనడకన సాగాయని విమర్శించారు. వెలిగొండతో 4 లక్షల ఎకరాలకు పైగా సాగులోకి వస్తాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులపై చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. బుధవారం దోర్నాల మండలం గంటవానిపల్లి వద్ద వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులని పరిశీలించారు. రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా స్థానిక రైతులతో కలిసి ఫీడర్ కెనాల్‌లో సీఎం చంద్రబాబు తిరిగారు. స్థానికంగా ఏఏ పంటలు పండిస్తున్నారో అన్నదాతలని అడిగి తెలుసుకున్నారు. లైనింగ్ పనుల
గురించి అధికారులతో చర్చించారు. వెలిగొండ ప్రాజెక్టు పనుల
పురోగతిలో వేగం పెంచాలని మార్గనిర్దేశర చేశారు. లలాగే, వెలిగొండ రెండో టన్నెల్‌లో పని చేస్తున్న ఇంజనీర్స్‌తో లైవ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. టన్నెల్‌లో లైనింగ్ పనులని లైవ్‌లో పరిశీలించారు. జూన్ 15వ తేదీ నాటికి టన్నెల్‌లో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జూన్ 15వ తేదీన వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభిస్తానని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. ప్రతి సోమవారం వెలిగొండ ప్రాజెక్టు పనులపై సమీక్షిస్తానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మంచి చేసిన వారికి అండగా ఉంటేనే మీ జీవితాలు మారతాయి. ప్రతి విషయంలో మీకు అండగా చంద్రన్న ఉంటాడు. మార్కాపురం జిల్లాను ఉద్యానవనంగా తయారు చేస్తాం. పండ్లతోటల వల్ల రైతుల ఆదాయం బాగా పెరుగుతుంది. గతేడాది హంద్రీనీవా ప్రాజెక్టుపై దృష్టి సారించా. ఈ ఏడాది వెలిగొండపై దృష్టి పెట్టానని చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 8వ తరగతి పాఠ్యాంశంలో 'న్యాయవవస్థలో అవినీతి'



న్యూఢిల్లీ:ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి పాఠ్యాంశంలో 'న్యాయవవస్థలో అవినీతి' అంశాన్ని ప్రవేశపెట్టడంపై సుప్రీంకోర్టు సీరియస్ కావడంతో కేంద్రం వెంటనే స్పందించింది. పాఠ్యాంశం లోని భాగాలను తొలగించేందుకు నిర్ణయించింది. పాఠ్యాంశంలో ఆవిధంగా వచ్చి ఉండాల్సింది కాదని, దీనికి బదులు స్ఫూర్తిదాయకమైన విషయాలను రాసి ఉండాల్సిందని కేంద్రం అభిప్రాయపడినట్టు ఉన్నత స్థాయి వర్గాలు తెలిపాయి. ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి పాఠ్యాంశంలో న్యాయవ్యవస్థలో అవినీతి అంశాన్ని ప్రవేశపెట్టడంపై సుప్రీంకోర్టు బుధవారంనాడు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వ్యవహారం న్యాయవాదులు, న్యాయమూర్తులందరినీ కలవరానికి గురి చేసిందని, న్యాయవ్యవస్థ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే ఊరుకునేది లేదని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. 'కొన్ని రోజులు ఆగండి. దీనిపై నేను సుమోటోగా విచారణ చేపడతాను' అని తెలిపారు. న్యాయవ్యవస్థలో అవినీతి గురించి 8వ తరగతి విద్యార్థులకు ఎన్‌సీఈఆర్‌టీ బోధిస్తోందని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సుప్రీంకోర్టు దృష్టికి తెచ్చారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సహా రాజకీయ నేతలు పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతుంటే ప్రభుత్వాలు ఎందుకు దాచిపెడుతున్నాయని ప్రశ్నించారు. ఎంపిక చేసి మరీ న్యాయవ్యవస్థనే నిలదీస్తున్నట్టు కనిపిస్తోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి సైతం అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్‌సీఈఆర్‌టీ ఇటీవల న్యాయవ్యవస్థ అనే అధ్యాయాన్ని విస్తరించింది. న్యాయవ్యవస్థలో ఉన్న అవినీతి అంశాన్ని తొలిసారిగా ప్రవేశపెట్టింది.
విద్యార్థులు కేవలం సిద్ధాంత పరమైన అవగాహనకే పరిమితం కారాదని, వ్యవస్థలోని సవాళ్లు, లోపాలు, వాస్తవ పరిస్థితుల గురించి కూడా తెలుసుకోవాలనే లక్ష్యంతో ఈ మార్పులు చేసినట్టు చెబుతోంది. లక్షలాది కేసులు, విచారణలో జరుగుతున్న
జాప్యం వంటి అంశాలను పాఠ్యాంశంలో ప్రస్తావించింది. అయితే పాఠ్యాంశంలో తాజా మార్పుల వల్ల చిన్నారులలో న్యాయవ్యవస్థపై ప్రతికూల భావన పెరగవచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## ఒడిషాలో అవినీతి అనకొండ

**30వేలు లంచం కేసులో దొరికిన మైన్స్ అధికారి**

**సోదాల్లో కోట్లలో నగదు కట్టలు పట్టివేత**

భువనేశ్వర్: ఒడిశా విజిలెన్స్ అధికారుల చేతికి భారీ అవినీతి తిమింగలం దొరికింది. 30 వేల రూపాయలు లంచం తీసుకుంటూ దొరికిన ప్రభుత్వ ఉన్నతాధికారి ఇంట్లో కోట్ల రూపాయల సొమ్ము బయటపడింది. ఈ సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. కటక్‌కు చెందిన దేబబ్రత మొహంతి డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. దేబబ్రత లంచాలకు అలవాటు పడ్డాడు. తన దగ్గరకు అనుమతుల కోసం వచ్చే వారినుంచి పెద్ద మొత్తంలో లంచాలు తీసుకునే వాడు. ఈ నేపథ్యంలోనే స్థానిక బొగ్గు వ్యాపారి ట్రాన్స్‌పోర్ట్ పర్మిషన్‌ల కోసం దేబబ్రత దగ్గరకు వెళ్లాడు. ట్రాన్స్‌పోర్ట్ పర్మిషన్ ఇవ్వడానికి దేబబ్రత 30 వేల రూపాయలు లంచం అడిగాడు. దీంతో ఆగ్రహానికి గురైన బొగ్గు వ్యాపారి విజిలెన్స్ అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం రాత్రి 30 వేల రూపాయల లంచం తీసుకుంటూ ఉండగా అధికారులు దేబబ్రతను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. భువనేశ్వర్, పటియాలోని దేబబ్రత ఇంట్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అధికారుల కళ్లు చెదిరేలా భారీ స్థాయిలో డబ్బు, బంగారం దొరికింది. లెక్కల్లో చూపని నాలుగు కోట్ల రూపాయల్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విజిలెన్స్ డైరెక్టర్ యశ్వంత్ జెత్వా మీడియాతో మాట్లాడుతూ.. 'ఇది ఒక సాధారణ లంచం కేసు అనుకున్నాం. కానీ, లంచం కేసులో ఇంత పెద్ద మొత్తంలో డబ్బు దొరుకుతుందని ఊహించలేదు. రాష్ట్రంలో ఇంత పెద్ద మొత్తంలో నగదు దొరకటం ఇదే మొదటి సారని అన్నారు.



## వేంపల్లె నందీశ్వరాలయంలో ప్రతిష్ట

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వైఎస్ జగన్**



పులివెందుల: వైసిపి అధినేత వైఎస్ జగన్ రెండో రోజు పులివెందులలో పర్యటించారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం 10.30 గంటలకు వేంపల్లి మండలం నందిపల్లి నందీశ్వర ఆలయాన్ని వైఎస్ జగన్ సందర్శించారు. నందీశ్వర ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమంలో జగన్ పాల్గొన్నారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆలయానికి రూ. 1.8 కోట్లు మంజూరు చేశారు. మొత్తం ఆరు కోట్ల రూపాయలతో దేవాలయ నిర్మాణం జరిగింది. ఈ కార్యక్రమం తర్వాత.. వైఎస్ జగన్ మధ్యాహ్నం నుంచి క్యాంపు కార్యాలయంలో ప్రజదర్బార్ నిర్వహించనున్నారు. అయితే దీనికి ముందుగా పులివెందుల నివాసం నుంచి బయలుదేరిన వైఎస్ జగన్? వైఎస్ రాజారెడ్డి సోదరిని పరామర్శించి, యోగక్షేమాలు తెలుసుకున్నారు.

## ఉగ్రవాదంపై పోరులో ఇజ్రాయెల్‌కు పూర్తి అండ




పడుతున్నాం. ఉగ్రవాదానికి భారత్ పూర్తి వ్యతిరేకం. శాంతిస్థాపన అనేది అంత సులువైన విషయం కాదు. ఉనికి కోసం యూదులు అనేక కష్టాలు పడ్డారు'..
ఇజ్రాయెల్‌ను గుర్తించిన 1950లోనే నేనూ జన్మించా. ఇజ్రాయెల్‌తో భారత్‌కు చరిత్రాత్మక సంబంధాలు ఉన్నాయి. ఇజ్రాయెల్ పౌరులను హమాస్ చంపడం దారుణం. ఇజ్రాయెల్ పౌరుల హత్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సమర్థించం. పాలస్తీనా సమస్యలపై స్పందించాల్సిన సమయం వచ్చింది. ఉగ్రవాదం విషయంలో ద్వంద్వ వైఖరి వీడాలి. భారత్ ఎప్పుడూ చర్చలు, శాంతినే కోరుకుంటుంది' అని అన్నారు.
ఇజ్రాయెల్ పర్యటనలో ఉన్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆ దేశ పార్లమెంటులో ఘనస్వాగతం లభించింది. ఇజ్రాయెల్ పార్లమెంటు 'నెస్సెట్'ను ఉద్దేశించి మోదీ బుధవారంనాడు ప్రసంగించారు. పార్లమెంటు హాలులోకి మోదీ ప్రవేశించగానే సభ్యులంతా లేచి నిలబడి కరతాళ ధ్వనులతో మోదీకి స్వాగతం పలికారు. 'మోదీ... మోదీ' నినాదాలు హోరెత్తించారు. సాధారణంగా అమెరికా అధ్యక్షుడు వంటి అత్యంత కీలక మిత్రదేశాల అధినేతలకు మాత్రమే దక్కే ఈ అరుదైన గౌరవం భారత ప్రధానికి దక్కడం విశేషం. నెస్సెట్ స్పీకర్ అమీర్ ఒహానా మాట్లాడుతూ, నెస్సెట్ స్పీకర్‌గా సభలో ప్రసంగించనున్న తొలి ప్రధానిని ఆహ్వానించే అవకాశం దొరకడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. 'థాంక్యూ ప్రైమ్ మినిస్టర్ మోదీ' అంటూ హర్షాతిరేకం వ్యక్తం చేశారు.

## ఎప్‌స్టీన్‌ను కలవడం తప్పే

న్యూయార్క్: మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకులు బిల్ గేట్స్ మరోసారి వార్తల్లో నిలిచారు. అమెరికా కోర్టు ఇటీవల విడుదల చేసిన జెఫ్రీ ఎప్‌స్టీన్ పత్రాల్లో బిల్ గేట్స్ పేరు ఉండటం తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఈ విషయమై ప్రపంచ టెక్ దిగ్గజం గేట్స్ మరోసారి స్పష్టత ఇచ్చారు. ఇప్పటికే ఎప్‌స్టీన్‌తో తనకున్న సంబంధాలపై స్పందించిన ఆయన.. తాజాగా ఆ రహస్య ఫైళ్ల గురించి ప్రస్తావించారు. ఈ సందర్భంగా గేట్స్ ఫౌండేషన్ సిబ్బందికి క్షమాపణలు చెప్పారు. కానీ తాను ఏనాడూ చట్టవిరుద్ధ పనులు చేయలేదని పేర్కొన్నారు. లైంగిక నేరగాడు ఎప్‌స్టీన్‌తో గతంలో తనకున్న సంబంధాలపై స్పందిస్తూ గేట్స్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తన దాతృత్వ సంస్థ 'బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్' ఉద్యోగులతో నిర్వహించిన ఒక ప్రత్యేక భేటీ సందర్భంగా.. ఈ అంశంపై బహిరంగంగా క్షమాపణలు చెప్పారు. ఎప్‌స్టీన్‌తో సమయం గడపడం తన జీవితంలో చేసిన అతిపెద్ద తప్పు అని ఆయన అంగీకరించారు. అలాగే రష్యన్ అమ్మాయిలతో సంబంధాలున్నాయంటూ తనపై వస్తోన్న ఆరోపణలపైనా గేట్స్ స్పష్టతనిచ్చారు. ఈ సమావేశంలో గేట్స్ తన తప్పును ఒప్పుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారని వాల్ స్ట్రీట్ జర్నల్ తన కథనంలో రాసుకొచ్చింది. ఇక.. ఎప్‌స్టీన్‌తో తన సంబంధాలపై గేట్స్ ప్రస్తావిస్తూ.. 2011-14 మధ్య కాలంలో ఎప్‌స్టీన్‌ను పలుమార్లు కలిసినట్టు అంగీకరించారు. అయితే.. ఆ సమయంలో అతడికున్న క్రిమినల్ బ్యాక్‌గ్రౌండ్ గురించి అంత లోతుగా తనకు తెలియదన్నారు. తన మాజీ భార్య మెలిండా గేట్స్ మొదటి నుంచీ ఎప్‌స్టీన్ విషయంలో తనను హెచ్చరించిందని.. ఆ విషయంలో మెలిండాకు క్రెడిట్ ఇవ్వాల్సిందేనని పేర్కొన్నారు గేట్స్. ప్రస్తుతం జరుగుతున్న చర్చలను బట్టిచూస్తే.. నాడు తాను చేసిన పొరపాటు నేడు వందల రెట్లు పెద్దదిగా కనిపిస్తోందని ఆయన ఆవేదన చెందారు. 'ఎప్‌స్టీన్‌తో సమయం గడపడం నాడు నేను చేసిన అతిపెద్ద తప్పు. గేట్స్ ఫౌండేషన్ కార్య నిర్వాహకులను అతడి సమావేశాలకు తీసుకురావడమూ తప్పే. నా పొరపాటు వల్ల ఈ వివాదంలో ఇరుక్కున్న ప్రతి ఒక్కరికీ నేను క్షమాపణలు చెబుతున్నాను. మా ఫౌండేషన్ విలువలకు, లక్ష్యాలకు ఇది పూర్తిగా విరుద్ధం' అని గేట్స్ చెప్పినట్టు తెలిపింది. ఫౌండేషన్ ప్రతిష్ఠ చాలా సున్నితమైనదని.. ఇలాంటి సంఘటనలు తమతో కలిసి పనిచేసే ప్రజల నిర్ణయంపై తీవ్ర ప్రభావం చూపుతాయని టెక్ దిగ్గజం ఆందోళన వ్యక్తం చేశారని అందులో పేర్కొంది. అమెరికా న్యాయ శాఖ ఇటీవల విడుదల చేసిన పత్రాల్లో.. ఎప్‌స్టీన్ రాసిన కొన్ని ఇ-మెయిల్ డ్రాఫ్టులు వెలుగులోకి వచ్చాయి. అందులో బిల్ గేట్స్‌కు డ్రగ్స్ సరఫరా చేయడం సహా రష్యన్ అమ్మాయిలతో సంబంధాలు ఏర్పాటు చేసేందుకు తాను సహకరించానని ఎప్‌స్టీన్ పేర్కొన్నాడు. ఈ ఆరోపణలను నాటి నుంచీ గేట్స్ ఖండిస్తూనే ఉన్నారు. తాను ఎలాంటి చట్టవిరుద్ధమైన పనులు చేయలేదని స్పష్టం చేశారు. ఆ ఫొటోల్లో తన పక్కన ఉన్న మహిళలు ఎప్‌స్టీన్ సహాయకులు మాత్రమేనని.. కావాలనే వారి ముఖాలకు మాస్క్ వేశారన్నారు. అలాగే ఎప్‌స్టీన్ వేధింపులకు గురైన బాధితులతో తాను ఏనాడూ సమయం కేటాయించలేదని గేట్స్ చెప్పుకొచ్చారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం


## వైభవంగా బాలాంజనేయ స్వామికి ఆకు పూజ, అభిషేకం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ మున్సిపాలిటీ పరిధి పోరుమామిళ్ల రోడ్డు బసవి వీధిలో వెలిసిన శ్రీ బాలాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ పూజారి ఆధ్వర్యంలో తెల్లవారుజామును వివిధ రకాల ప్రత్యేక ద్రవ్యాలతో అభిషేకం,సింధూరం అర్చన, ఆకు పూజతో పాటు పలు రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాకుళం వెంకటసుబ్బయ్య తో పాటు పలువురు తెలిపారు, మంగళవారం స్వామివారి ప్రత్యేక ఉభయ దాతలుగా వాకల శేషమ్మ కుటుంబ సభ్యుల సహకారంతో స్వామివారికి సింధూరం అర్చన, ఆకు పూజతో పాటు వివిధ రకాల ప్రత్యేక పూజలను నిర్వహించారు, అనంతరం ఉభయ దాతలకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు

## ప్రభుత్వ స్థలం ఆక్రమణబద్వేలు ఆర్డీవోకు ఫిర్యాదు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్న గోపవరం మండలం సంఘ సముద్రం గ్రామంలో అంగన్వాడీ కేంద్రానికి కేటాయించిన ప్రభుత్వం సర్వేనెంబర్ 1122-2లో సుమారు 05 సెంట్ల స్థలానికి కేటాయించిన నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి దర్జాగా ఫౌండేషన్ వేస్తున్న వైనం.రెవెన్యూ అధికారులు స్పందించి సూచిక బోర్డు ఏర్పాటుచేసిన అయితే నాకేంటి బోర్డును సైతం తొలగించి అక్రమ నిర్మాణం ఏర్పాటు చేస్తున్న వైనం.ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకోవడం కొత్త కాదు..ఇటువంటి చట్టాలు చాలా చూశాం అనుకున్నదేమో ఆక్రమదారుడు. ఈ విషయంపై కొందరు వ్యక్తులు బద్వేలు ఆర్డీఓ చంద్రమోహన్ కు బుధవారం ఫిర్యాదు చేశారు

## వడ్డెర వృత్తిదారుల సమస్యలు పరిష్కరించండి

**చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండివడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇ.రమణయ్య**


**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ పట్టణం వడ్డెర కాలనీ నందు వడ్డెర వృత్తిదారుల సంఘం బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వడ్డెర వృత్తిదారుల సమస్యలు పరిష్కారం చేయాలని చలో అసెంబ్లీ కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇ.రమణయ్య మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 21 నెలలు అవుతున్నది. ఇంత వరకు ఒక్క హామీ కూడా కూటమి ప్రభుత్వం అమలు చేయలేదు. ఎన్నికల వాగ్దానం అప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మరియు వడ్డెరలు, వడ్డెర వృత్తికారుల క్రింద తెలిపిన న్యాయమైన సమస్యలను పరిష్కరించి వడ్డెరక్లు వడ్డెర వృత్తిదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాము. డిమాండ్లు:- 1) రాష్ట్రంలో వడ్డెరపై ,వడ్డెర వృత్తిదారులపై పెతందా దారులు నిరంతరం హత్యలు, అత్యాచారాలు, దౌర్జన్యాలు దాడులు చేస్తూనే ఉన్నారని వాటిని అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సామాజిక రక్షణ చట్టం తెచ్చి చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. 2) రాష్ట్రంలో 30 లక్షల మంది వడ్డెర్లు ఉన్నారు వారిలో 20 లక్షల మంది నిరుపేదలు వీరిలో ఎక్కువమంది వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. వడ్డెర్లు చేస్తున్న పనులను బడా ట్రాక్టర్ల అధునాతనమైన యంత్రాలను ఉపయోగించడం వలన పనులు లేక వృత్తిదారులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. వీరికి ప్రభుత్వం వెంటనే ఒక్కొక్క కుటుంబానికి రూ. 50,000/- చొప్పున నగదు బదిలీ చేయాలని మరియు ప్రభుత్వమే పనులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాము. 3) వడ్డెర అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్కు రూ. 1000 కోట్లు నిధులు కేటాయించాలని ఆ నిధులను వడ్డెర సంక్షేమం మరియు అభివృద్ధికి ఖర్చు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. 4) గతంలో జీస్టర్ కాబడిన వడ్డెర సొసైటీలను పునరుద్ధరించి 90 శాతం సబ్సిడీతో ఒక్కొసొసైటి 30 లక్షలు రూపాయలు రుణాలు మంజూరు చేయాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. 5) వడ్డెర వృత్తిదారులకు వృత్తిలో నైపుణ్యత పెంచడానికి స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్లను ప్రతి జిల్లాలో ఏర్పాటు చేసి నిరంతరం ట్రైనింగ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. 6) క్వారీలు, మైన్సలో 15% రిజర్వేషన్ కల్పించడానికి మంత్రిమండలిలో చర్చించి జీవో తీసుకొని వస్తామని ఐదు నెలల క్రితం ముఖ్య మంత్రివర్యులు శ్రీ నారాచంద్రబాబునాయుడు పత్రిక ముఖముగా ప్రకటన చేసినప్పటికి ఇంతవరకు ఆ జీవో విడుదల కాలేదు ఇప్పటికైనా ప్రభుత్వం జీవో విడుదల చేయాలని మరియు క్వారీలు, గుట్టలు, మైనింగ్ గనులలో 50% రిజర్వేషన్ హక్కును కల్పించి వాటి నిర్వహణ కొరకు ఆర్థిక సహాయం ప్రభుత్వం చేయాలని డిమాండ్ చేస్తున్నాము. 7) ప్రభుత్వం వెంటనే ఆదరణ పథకం- 3 జీవోను తెచ్చి ఆదరణ పథకం ద్వారా 90 శాతం సబ్సిడీతో జెసిబిలు, డ్రిల్లింగ్ మిషన్, క్రషింగ్ మిషన్లు లాంటి అధునాతనమైన యంత్రాలను మరియు పనిముట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. 8) 50 సంవత్సరాలు పైబడిన వడ్డెర స్త్రీ పురుషులు అందరికి వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. 9) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే కుల గణన జరిపి జనాభా దామాషా ప్రకారం వడ్డెరలకు విద్యలోనూ, ఉద్యోగంలో రాజ్యాంగ పదవులలో ప్రభుత్వాలు రిజర్వేషన్ కల్పించాలి. మరియు అభివృద్ధికి, సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించాలని ప్రతి జిల్లా కేంద్రంలో ప్రధాన కూడళ్ళలో మొదటితరం స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ వడ్డే ఓబన్న విగ్రహాలను ప్రభుత్వమే అన్ని రకాల ఖర్చులను భరించి వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ఎన్నికల హామీలు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని జయప్రదానికి 27-02-2026 శుక్రవారం ఉదయం 10 గంటలకు మంగళగిరి ( అమరావతి )కి వడ్డెరలు,వడ్డెర వృత్తిదారులు మేధావులు ,ప్రజాసంఘాల నాయకులు .కళాకారులు.అభ్యుదయవాదులు ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల సంఘం బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నారాయణమ్మ ,బాలయ్య ,గోపవరం మండలం అధ్యక్ష కార్యదర్శులు రామసుబ్బయ్య ,నాగయ్య ,నాయకులు వెంకటసుబ్బమ్మ ,రామచంద్ర ,పాల్గొన్నారు

## పదవ తరగతి పరీక్షలకు వివిధ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అధికారులను ఆదేశించారు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**




బుధవారం కలెక్టరేట్లో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని అందుకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లను పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో 82 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని 15358 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పరీక్ష కేంద్రాల్లో ఫర్నిచర్, త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యాలను కల్పించాలని, అవసరమైన మెడిసిన్స్ లో ఏఎన్ఎం ను ప్రతి పరీక్ష కేంద్రం వద్ద అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రశ్నాపత్రాల స్టోరేజ్ కేంద్రాల వద్ద మరియు పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, సమయానికి చేరుకునేలా ఆర్టీసీ బస్సులను నడపాలని, పరీక్ష నిర్వహణ సిబ్బందిని నియమించాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి కుశాల్కర్, డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ నాగరాజమ్మ, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ధనరాజ్, డిఎం ఆర్టిసి భవభూతి, డిపిఆర్ఓ రవికుమార్, ఎలక్ట్రిసిటీ డిఈ శ్రీనాథ్ , పోస్టల్ అధికారి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ఆర్థిక అక్షరాస్యత పెరగాలి

**రాయచోటి, ఫిబ్రవరి 25: (ఉదయం ప్రతినిధి)**




గ్రామాలలో ఆర్థిక అక్షరాస్యత పెరగాలని మెప్మా సీఎం అబ్బాస్ పేర్కొన్నారు.బుధవారం అన్నమయ్య జిల్లా రాయచోటిలోని మెప్మా కార్యాలయంలో గ్రామస్థాయిలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీలో ఆర్థిక అక్షరాష్యత కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఆర్థిక అక్షరాస్యత అనగా పొదుపులు ఎలా చేయడం ఖర్చులు మరియు అత్యవసర నిధి గురించి చెప్పడం జరిగినది సబ్ ఇన్స్పెక్టర్ చెన్రాయుడు మాట్లాడుతూ సైబర్ క్రైమ్ మరియు సైబర్ ఫ్రాడ్ గురించి చెప్పడం జరిగినది ముఖ్యంగా సైబర్ ఫ్రాడ్ అనేది తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలి అనే ఉద్దేశంతో ఇలాంటి మోసాలు చేయడానికి అలవాటు పడతారని చెప్పడం జరిగినది. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ సుజాత గారు మాట్లాడుతూ దీప్ అకౌంట్ గురించి చెప్పడం జరిగింద డీప్ అనగా బ్యాంకులో 10 సంవత్సరాలకు పైగా ఎటువంటి ఆర్థిక లాల్వాదేవిలు జరగని అకౌంట్ లో ఉన్న డబ్బుల డీప్ అకౌంట్ కు ట్రాన్స్ఫర్ అవుతాయి అటువంటి అమౌంటు ఉంటే బ్రాంచ్ కి వెళ్లి సరైన పత్రాలు చూపించి డ్రా చేసుకోవచ్చని చెప్పడం జరిగింది కెనరా బ్యాంక్ మేనేజర్ మస్తాన్ మాట్లాడుతూ కేవైసీ ఈ కేవైసీ తదితర అంశాల గురించి చెప్పడం జరిగినది. స్టేట్ బ్యాంకు చీఫ్ మేనేజర్ మల్లేశ్వర్ రావు మాట్లాడుతూ డిజిటల్ ట్రాన్సాక్షన్ గురించి వివరంగా చెప్పడం జరిగినది . థర్డ్ పార్టీ ఏపీపీ లు వాడకుండా బ్యాంక ఏపీపీఎస్ ఉపయోగించుకుని సురక్షితమైన ఆర్థిక లావాదేవీలు జరుపుకోవాలని, అలాగే ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజనకు 436 రూపాయలు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనకు 20 రూపాయలు సంవత్సరానికి ఒకసారి చెల్లించి కుటుంబ భవిష్యత్తుకు ఉపయోగపడేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చెప్పడం జరిగినది విడ్స్ కౌన్సిలర్ కవిత మాట్లాడుతూ సి కే వై ఈ మరియు రిస్క్ ల గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెప్మ సీఎంఎం అబ్బాస్ అలీఖాన్ ఎస్బిఐ చీఫ్ మేనేజర్ మల్లేశ్వర్ రావు చెంద్రాయుడు సార్ కెనరా బ్యాంక్ మేనేజర్ మస్తాన్ ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ సుజాత సి ఓ లు లు రమణమ్మ మరియు నాగ మునేప్ప నాయుడు, విడ్స్ కౌన్సిలర్స్ ఆంజనేయులు తిరుమలయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు



**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

ఇంటర్మీడియట్ -2026 బోర్డు మార్గదర్శకాల ప్రకారం అత్యంత పారదర్శకంగా విద్యార్థులు ప్రశాంత వాతావరణం లో పరీక్ష రాసేలా విధులు నిర్వహించాలని చీఫ్ సూపరింటెంట్ ను ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా చూసుకోవాలి. పరీక్ష కేంద్రంలోకి ఫోన్ అనుమతి లేదని పూర్తి చెక్ చేశాకే లోపలికి అనుతించాలని, సెంటర్ చుట్టు 144 సెక్షన్ అమలుతో పాటు గట్టి బందోబస్తు నిర్వహించాలని పోలిస్ అధికారులను ఆదేశించారు.

## బాధ్యతలను విస్మరిస్తే జీవనం సజావుగా సాగదు

**ఉదయం న్యూస్ :**



సమానత్వ హక్కు ప్రతి ఒక్కరికి ఉన్నప్పటికీ మన సమాజంలోని విభిన్నతను గౌరవించడం ఇతరుల పట్ల వివక్ష చూపకుండా ఉండటం మన బాధ్యత జాతి కులం మతం భాష లింగం ఆధారంగా ఎవరికి అ వ వ ా న ం కలిగించకపోవడం అనేది మనలో ప్రతి ఒక్కరు పాటించి తీరవలసిన పౌర ధర్మం హక్కులు మనకు సమానతకు హామీ ఇస్తాయి బాధ్యతలు ఆ సమానతను కాపాడే నైతిక బాధ్యతలను గుర్తు చేస్తాయి దేశాన్ని గౌరవించడం దాని చిహ్నాలను పరీక్షించడం కూడా మన బాధ్యతే జాతీయ పతాకం జాతీయ గీతం పట్ల గౌరవం చూపడం కేవలం ఒక ఆచారం కాదు అది మనలో దేశభక్తిని పెంపొందించే ఒక విలువ ఈ విలువలు ఉన్నప్పుడే మన హక్కులు సురక్షితంగా ఉంటాయి. దేశం మనకు ఇచ్చే విద్య హక్కును సద్వినియోగం చేసుకోవడం ద్వారా సమాజంలో మంచి పౌరుడిగా మారడం ఇతరులకు సహాయం చేయడం నిజాయితీగా ఉద్యోగం చేయడం అవినీతి వంటి చెడు పనులకు దూరంగా ఉండటం అనేది బాధ్యతలు భాగం పర్యావరణాన్ని కాపాడటం కూడా ప్రతి పౌరుడి ప్రధాన బాధ్యత శుభ్రమైన కల్పించడం స్వచ్ఛమైన నీరు త్రాగటం మనకు ఒక హక్కు అలాగే చెట్లు నాటడం వన్యప్రాణులను కాపాడటం కాలుష్యాన్ని తగ్గించడం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించటం వంటి చర్యలు తీసుకోవడం మన బాధ్యత మనం ఈ బాధ్యతను పట్టించుకోకపోతే రేపటి తరాలకు ఈ హక్కులు అందుబాటులో ఉండవు ప్రభుత్వ బస్సులు పాఠశాలలు ఆసుపత్రిలో రోడ్లు ఇవన్నీ ప్రజల డబ్బుతోని నిర్మిస్తారు అంటే మన ఆస్తిని మనమే నాశనం చేసినట్టు ప్రజల హస్తి మన హక్కులతో ముడిపడి ఉందని అర్థం చేసుకుంటే వాటిని కాపాడాలని అవగాహన సహజంగానే మనకు వస్తుంది మన నా రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కు ఇచ్చింది కాబట్టి మహిళలు కూడా సమాన గౌరవానికి అర్హులే వారి భద్రత విద్య అవకాశాలు వారికి సమాజం ఇచ్చే హక్కులు అయితే వారిని అవమానించడం వేధించడం హింసించడం అనేవి బాధ్యత మరిచిన జీవనశైలి అవుతుంది మనం మహిళల పట్ల గౌరవంగా ప్రవర్తించినప్పుడే వారు తమ హక్కులను నిజంగా అనుభవించ గలరు ప్రతి పౌరుడు శాస్త్ర దృక్పథాన్ని పెంపొందించుకోవడం కూడా ఒక బాధ్యత మూఢనమ్మకాలను అజ్ఞానంతో కాలం చెల్లిన ఆచారులను ప్రోత్సహించడం వల్ల సమాజం వెనుకడుగు వేస్తుందని నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్కూరు తెలుగుదేశం నాయకుడు మిల్ట్రీ సురేష్ అన్నారు విజ్ఞానాన్ని తర్కాన్ని ఆధారంగా చేసుకుని నిర్ణయాలు తీసుకోవడం వల్ల సమాజం ముందుకు సాగుతుంది శాస్త్రీయ దృక్పథం కలిగిన ప్రజలు ఉన్నప్పుడే దేశం నూతన ఆవిష్కరణలు చేసి అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతుంది మొత్తం మీద హక్కులు బాధ్యతలు వాహనానికి రెండు చక్రాల వంటివి ఒక చక్రం లేకపోతే వాహనం ముందుకు కథల నట్లే బాధ్యతలను విస్మరిస్తే జీవనం సజావుగా సాగదు మన హక్కులను మాత్రమే డిమాండ్ చేసి బాధ్యతలను నిర్లక్ష్యం చేస్తే ప్రజాస్వామ్యం తన బలాన్ని కోల్పోతుందని మిలిటరీ సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు బాధ్యతలను నిజాయితీగా పాటించడంతోనే దేశం బలమైనదిగా శాంతి మయమైనదిగా అభివృద్ధి చెందుతుంది ఆదర్శవంతమైన ప్రజాస్వామ్యంగా నిలబడుతుంది

## మహిళల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




మహిళల నుంచి వచ్చే ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆదేశించారు. లైంగిక వేధింపుల నిర్మూలన చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారిత కేంద్రం ద్వారా పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిర్మూలన చట్టం 2013 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో లోకల్ కమిటీ మెంబర్ రాజా రెడ్డి ఈ చట్టంపై అవగాహన కల్పించారు. పని ప్రదేశాల్లో మహిళల రక్షణ కోసం ఈ చట్టం ఎంత ముఖ్యమో వివరించారు. లైంగిక వేధింపుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పద్ధతులపై అవగాహన కల్పించారు. ఫిర్యాదులకు సంబంధించిన అంశంపై వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే హాజరై మాట్లాడారు. జిల్లాలో మండల స్థాయిలో ఎంపీడీవోలు నోడల్ అధికారులుగా, మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్లు నోడల్ అధికారులుగా వ్యవహరించాలని తెలిపారు.

ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలు ఐసీసీ ఏర్పాటు చేసి, మహిళల ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. నోడల్ అధికారులు చట్టం గురించి సందేహాలను అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశాల్లో మహిళలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రశాంతమైన వాతావరణం కల్పించాల్సిన అవసరం అధికారులపై ఉందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం. సరస్వతి, మున్సిపల్ కమిషనర్లు, సిడిపిఓలు, ఎంపీడీవోలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఇంటర్ పరీక్షా కేంద్రాలు తనిఖీ**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభమైన నేపథ్యంలో పలు పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆర్ట్సు కామర్స్, ముకరంపురాలోని నారాయణ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను, సీసీ కెమెరా వ్యవస్థను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం, హాల్ టికెట్ల తనిఖీ, బందోబస్తు ఏర్పాట్లు తదితర విషయాలపై ఆరా తీశారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా చూడాలని అన్నారు. మాల్ ప్రాక్టీస్ కి ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జవాబు పత్రాల రవాణాకు పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షలు పూర్తయ్యేంతవరకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని అన్నారు.

ఒకేషనల్ కోర్సులు కలుపుకొని జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 15,389 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా మొదటిరోజు 400 మంది గైర్హాజరయ్యారు. 14,989 మంది పరీక్షలు రాశారు. మాల్ ప్రాక్టీస్ వంటి ఘటనలు ఏమీ చోటు చేసుకోలేదు.

## దేశానికి సేవ చేసే ఉద్యోగాలు పొందడం గర్వించదగ్గ విషయం : పస్పిల్ మున్నా

**ఆత్మకూరు ఉదయం న్యూస్**



చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరుకుంటారని ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా తెలిపారు. ఆత్మకూర్ పట్టణానికి చెందిన అబ్దుల్ రషీద్ అనే విద్యార్థి ఆత్మకూర్ స్టేడియం లో ఉపేంద్ర అనే శిక్షకుడి దగ్గర ట్రైనింగ్ తీసుకొని దీూఖీ బోర్డర్ సెక్యూరిటీ ఫోర్సు లో ఉద్యోగం సాధించిన సందర్భంగా అతడిని స్థానిక ఆత్మకూర్ ఋూ రామంజి నాయక్ గారు మరియు పట్టణ సీఐ మహేశ్వర్ రెడ్డి గారు అభినందించారు. ఈ సందర్భంగా పస్పిల్ మున్నా మాట్లాడుతూ భారతదేశం తరపున ఆర్మీ లో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్సు లో ఉద్యోగాలు పొంది దేశానికి సేవ చెయ్యడం గర్వించదగ్గ విషయమన్నారు. ఆత్మకూర్ పట్టణం క్రీడలకు పుట్టినిల్లు అని తెలిపారు. ఆత్మకూర్ స్టేడియం లో ప్రతిఒక్కరికి క్రీడల పరంగా స్థానిక ఎమ్మెల్యే.శ్రీ.బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారు అన్ని విధాలుగా సహకరిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా,ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ కోశాధికారి పఠాన్.నాగూర్ ఖాన్, స్టేడియం బాక్సింగ్ కోచ్ ఉపేంద్ర మరియు జాతీయ బాల్ బ్యాట్మింటన్ క్రీడాకారులు కరిముల్లా పాల్గొన్నారు

## ఉచిత బస్సు పథకం రద్దు చేయాలి ..



ఆత్మకూరు ఉదయం న్యూస్

వ్యాధి సోకిన పిల్లలను కాపాడాలి . – ఏకలవ్యఐక్య ప్రగతి వేదిక వ్యవస్థాపకురాలు. నల్లగుంట్ల శైలజ. ఉభయ తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణలో సుమారు 500 మంది చంటి పిల్లలు రాహీూ వ్యాధితో బాధపడుతున్నారు. వారందరికీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ,రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితముగా రాహీూ వ్యాధి నిరోధక టీకాలు తక్షణమే యుద్ధ ప్రాతిపాదికపై అందించాలని శ్రీమతి నల్లగుంట్ల శైలజ రెండు రాష్ట్ర ప్రభుత్వాలను బుధవారం ఓ ప్రకటనలో కోరారు. దీనికి అయ్యే సుమారు 5,6 వేల కోట్ల రూపాయలను. స్త్రీలకు అందించే ఉచిత బస్సు పథకాన్ని రద్దు చేస్తే .. ఆ నిధులతో భర్తీ చేసుకో వచ్చని ఆమె తెలిపారు. ఈ విషయంపై ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని ఆమె "ఎరుకల ఐక్య వేదిక " సంస్థ నల్లగొండ్ల శైలజ – ఎరుకల ఐక్య వేదిక వ్యవస్థాపకురాలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, . ఆత్మకూరు, ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు.

## నిత్య సమాజ సేవకుడు పాములపాడు కే.నాగరాజు కు ఘనంగా సన్మానం చేసిన మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న.




ఆత్మకూరు ఉదయం న్యూస్

పాములపాడు:-మండల కేంద్రమైన పాములపాడుకు చెందిన నిత్య సమాజ సేవకుడు కలబండి.నాగరాజుకు ఆయన చేసిన సామాజిక సేవకు గుర్తింపుగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులు డీవీఎంసీ మెంబర్ లింగాల.నాగరాజు, జాతీయ బీసీ సంఘం మండల అధ్యక్షుడు రాయపాటి మురళీమోహన్, ముస్లిం మైనార్టీ సంఘం మండల అధ్యక్షుడు ఎస్.షేక్షాఅలి, బీసీ సంఘం నాయకుడు జి.సాయి కృష్ణ, సేవా భారతి (వై.ఆర్.డి.ఎస్) అధ్యక్షుడు ఎస్.షర్ఫుద్దీన్ అలి, తదితర నాయకులతో కలిసి శాలువా కప్పి, పూలమాల మెడలో వేసి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కే.అంకన్న, డీవీఎంసీ మెంబర్ ఎల్.నాగరాజు, ముస్లిం మైనార్టీ సంఘం మండల అధ్యక్షుడు ఎస్.షేక్షాఅలీ, జాతీయ బీసీ సంఘం మండల అధ్యక్షుడు ఆర్.మురళీమోహన్, బీసీ సంఘం నాయకుడు జి.సాయి కృష్ణ, సేవా భారతి (వై ఆర్ డి ఎస్) అధ్యక్షుడు ఎస్.షర్ఫుద్దీన్ అలి, తదితర నాయకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కే.నాగరాజు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అభ్యున్నతి కొరకు, చెంచు గిరిజనుల జీవనోపాధి కొరకు అధికారులతో, ప్రజా ప్రతినిధులతో వినతి పత్రాలు అందించి ఉపాధి హామీ పనులను కల్పించడం, వారికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం, వారికి ఆర్థిక సహకారం అందించడం, మతసామరస్యం కోసం, స్వాతంత్రం కోసం, విముక్తి కోసం కృషిచేసిన మహానుభావుల జయంతిలు, వర్ధంతిలు నిర్వహించి ప్రజలను చైతన్యపరచడం వంటి అనేక అనేక సమాజ సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ప్రేమ వివాహాల సమస్యలను, కుటుంబాల సమస్యలను, ఆస్తుల సమస్యలను ఒక పెద్ద మనిషిగా ఆయన సామరస్యంతో పరిష్కారం చేయడం జరిగిందన్నారు. మొత్తానికి సమాజ సేవకుడు కె.నాగరాజు బహుజనుల రాజ్యాధికారం కొరకు కృషి చేయడం అనేది అందరికీ ఆదర్శమన్నారు. కనుక మనమందరము ఆయన మాదిరిగానే కులవతాలకతీతంగా, రాజకీయాలకతీతంగా, మానవత్వంతో,

మతసామరస్యంతో కలిసి వెలిసి ఉండి, ఏకమై ఈ దేశంలో రాజ్యమేలుతున్న మూఢనమ్మకాలను, మూఢాచారాలను, వివక్షతలను రూపుమాపి, నియంతల పాలనకు స్వస్తి పలకాలన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు తేనె.మల్లికార్జున, మైమాకర్, ప్రసాద్, శాలు భాష, చిన్న ఈశ్వరయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే. ఐపీఎస్

లి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు -- 163 బీయేూ (సెక్షన్ 144) అమలు

ఉదయం న్యూస్ రాజన్న సిరిసిల్ల ప్రతినిధి



ఫిబ్రవరి 25 : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల సందర్భంగా సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని జూనియర్ కలశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడుతున్న తీరును సమీక్షించి, కేంద్రాల వద్ద విధుల్లో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 16 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా,అవాంఛనీయ ఘటనలు లేకుండా జరగడానికి 163 బీ ఎన్ ఎస్ ఎస్ (సెక్షన్ 144) అమలులో ఉంటుందని స్పష్టం చేశారు.పరీక్షల సమయంలో కేంద్రాల పరిసర ప్రాంతాల్లో నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలని,ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు పరీక్షా కేంద్రాల వద్ద గుమికూడ కుండా చూడలన్నారు.పరీక్షా కేంద్రం నుండి 200 మీటర్ల పరిధిలో ఉన్న జిరాక్స్ సెంటర్లు ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు మూసి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి నిబంధనలు కచ్చితంగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.
ఈ పరిశీలనలో ఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ సిబ్బంది ఉన్నారు.

## ఉరుకుంద ఈరన్న స్వామి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వీరేశైవులకు కేటాయించాలి



కౌతాళం ఉదయం న్యూస్ ::

లికర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం ఉరుకుంద ఈరన్న ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ నాయకులకు కార్యకర్తలకు కాకుండా పార్టీకి సంబంధం లేని వ్యక్తికి ఇవ్వడం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.యువగళం పాదయాత్రలో భాగంగా మన నారా లోకేష్ మంత్రాలయం నియోజకవర్గం లో అడుగుపెట్టే సమయంలో శైవ క్షేత్రమైన ఉరుకుంద ఈరన్న ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వీరేశైవులకు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.మేము గత 30 సంవత్సరాలుగా మంత్రాలయం నియోజకవర్గం లో కష్టపడిన నాయకులు కాకుండా మన నియోజకవర్గ నాయకులు రాఘవేంద్ర రెడ్డి ఉరుకుంద ఈరన్న ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ జిల్లాలోని ఒక మంత్రి కుటుంబానికి పదవి ఇప్పించడానికి పనిచేశరు .అందుకు ముఖ్య కారణం తన మంత్రాలయం నియోజకవర్గం పదవి కోసం టీజీ పాండురంగయ్య శెట్టి తన ఇంచార్జ్ లెటర్ ప్యాడ్ ద్వారా సిఫార్చ్ చేయడం టిడిపి నాయకులకు కార్యకర్తలకు వెన్నుపోటు పొడిచారు.అధిష్టానం పునరాలోచించుకోలేకపోతే రానున్న రోజుల్లో సార్వత్రిక ఎన్నికల్లో మరియు స్థానిక ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల సీనియర్ నాయకులు చెన్న బసప్ప , బాపూరాం శివ మోహన్ రెడ్డి పన్నాగ స్వామి , భరద్వాజ్ శెట్టి , కొట్రేష్ గౌడ్ మాధవరం అమర్నాథ్ రెడ్డి కుమ్మలూరు వీరేష్ , ఎరిగిరి శేఖర్ ఉప్పరహాలు గోపాల్ రెడ్డి రౌడూర్ అలీ సాబ్ , కృష్ణమోహన్ రెడ్డి ఇంద్రసేనారెడ్డి , ఎల్లారెడ్డి , నడిగేని మహాదేవ చిన్న తాయన్న వీరారెడ్డి కొండగిరి వీరారెడ్డి విజయరామ రెడ్డి, బాపూరం వెంకటరెడ్డి, ఉరుకుంద కురుగోడప్ప, ఉరుకుంద రవి, వీరశైవ లింగాయత్ సంఘం సభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వంకపై ఏర్పాటు చేసుకున్న బంకులను తొలగించాలి

పంచాయతీ అభివృద్ధి అధికారికి వినతిపత్రం ఇచ్చిన ముస్లిం మైనారిటీలు

హొళగుంద ఉదయం న్యూస్



మండల కేంద్రంలోముస్లిం మైనారిటీల స్మశాన వాటికకు ఉత్తర దిశన వున్న వంకపై కొందరు అక్రమంగా ఏర్పాటు చేసుకున్న బంకులను తొలగించాలని ముస్లిం మైనారిటీలు బుధవారం పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని సల్ఫియా మసీదు (బస్టాండ్ మసీదు) వెనుక భాగములో వున్న మైనారిటి యొక్క స్మశాన వాటికకు ఉత్తర దిశన వున్న వర్షపు నీరు పారె వంకపై పంచాయితీకి చెందిన బంకులు మరియు ప్రవేట్ బంకుల వ్యక్తులు వారి హద్దులు దాటి వంకపై పూర్తిగా కబ్జా చేసి ఈ వంకపై శాశ్వత మరియు తాత్కాలిక అక్రమ కట్టడాలు చేయడం జరిగిందని తెలిపారు.ఇలా వంకపై అక్రమ కట్టడాలు చేయడం వల్ల ఈ వంక చెత్తా చెదారంతో మరియు జంతు కళెభారలతో వేరుకు పోయి దాని వల్ల వెలువడే దుర్వాసన వల్ల ముస్లిం మైనారిటీలకు నమాజ్ చేయు సమయంలో చాలా ఇబ్బంది కరంగా మారిందని, భారీ వర్షాలు వడినప్పుడు ఈ వంకలో బ్లాక్ ఏర్పడి వర్షపు నీరు మైనారిటి యొక్క స్మశాన వాటికలో చేరడం వల్ల చిన్న చెరువును తలపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంతకు ముందే ఈ విషయంపై పంచాయితి వారికి అర్జి ఇచ్చినప్పటికి వీటి పై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకొనలేదనీ అన్నారు.ఇప్పటికైన వంకపై అక్రమంగా ఏర్పాటు చేసుకున్న శాశ్విత మరియు తాత్కాలిక అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమీయతే అహలే హదీస్ అధ్యక్షులు సాదిక్,ఉపాధ్యక్షులు వలి,అబ్దుల్ సుభాన్, మసీదు కమిటీ సభ్యులు అమీన్,టిడిపి మండల మైనార్టీ అధ్యక్షుడు మోయిన్,మాషా అల్లా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు మహబూబ్ బాషా ,తన్వీర్,షబ్బీర్,జిక్రియ,లతీఫ్,వలి బాషా,తాహెర్, ముజమ్మిల్ తదితర ముస్లిం మైనారిటీలు పాల్గొన్నారు.

## పునర్విక పాపకు అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ నుంచి ఆర్థిక సాయం అందజేత

ఉదయం న్యూస్ చాగలమర్రి




వెల్దుర్తి పట్టణములో పునర్విక అనే పసికందుకు ఎస్ ఎం ఏ టైప్ -1 అనే వ్యాధి సోకడంతో డాక్టర్లకు చూపిస్తే ఈవ్యాధి అరుదుగా వస్తుంది దీనికి ఇంజెక్షన్ వేయాలి అంటే దాదాపుగా పదహారు కోట్లు ఖర్చు అవుతుంది అని చెప్పడంతో సొమ్మసిలిపోయిన ఆ కుటుంబం ఆర్థిక సాయం కోసం ఎదురు చూపులు చూసింది.నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణములో నిత్యం సేవా చేసే యువకులు అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యములో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల , జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సాయం చేసిన 15వేల రూపాయలకు పైగా ఆర్థిక సాయం చేయనున్నారు అని త్వరలో వెల్దుర్తి లో పునర్విక కుటుంబాన్ని కలిసి ఆర్థిక సహాయం చేయనున్నారని దర్శన్ వల్లంకొండు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిఆర్పి కొండయ్య, మొండెం రమేష్ , అంగడి విశ్వనాథ్ , గిరీష్ , దుర్గం నవీన్ కుమార్ రెడ్డి , చైతన్య , తదితరులు పాల్గొన్నారు.

## నిరాహార దీక్షలు



ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ ప్రాజెక్టు జణూఆఫీస్ నందు అంగన్వాడి టీచర్స్ మూడవరోజు రిలే నిరాహార దీక్షలు ఈరోజుతో ప్రాజెక్టుపరంగా ముగిశాయి మరి 26 27వ తేదీ కలెక్టర్ ఆఫీస్ నందు రిలే నిరాహార దీక్షలు జరుగును చల మార్చి రెండో తేదీ విజయవాడ కార్యక్రమం విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు యేసు రక్తంగారు, సిఐటియు ఆళ్లగడ్డ ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీనివాసులు,అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి నిర్మల గారు జిల్లా ప్రధాన అధ్యక్షులు షేబా గారు,ప్రాజెక్టు అధ్యక్షులు రాజ్యలక్ష్మి హాజరై అంగన్వాడికార్మికులకు కార్మికులకు సందేశం ఇచ్చారు ప్రభుత్వ విధానాలు చాలా దుర్మార్గంగా ఉన్నాయని మేనిఫెస్టోలో తప్పక జీతాలు పెంచుతామని అంగన్వాడీలకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామని టిడిపి ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పి రెండు సంవత్సరాల కాలమైన ఇంతవరకు ఏమీ చేయలేదు మాట తప్పినందుకు కారణంగానే మాట చెప్పి ఈరోజు ఉద్యమాలు స్టార్ట్ చేయవలసి వచ్చింది నంద్యాల కలెక్టర్ ఆఫీసు రిలే నిరాహార దీక్షలు విజయవంతము చేయాలని చలో విజయవాడ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేసి తమ డిమాండ్స్ ను దక్కించుకోవాలని అందరూ ముక్తకంఠంతో తెలియపరుస్తూ డిమాండ్ చేశారు

1) మనవాడే కనీస వేతనం 26000 ఇవ్వాలి
2) పెండింగ్ లో ఉన్న 18 10 మినీ వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలాక్సేషన్ ఇచ్చి మెయిన్ సెంటర్ లగా మార్చాలి
3) గ్రాజిటివ్ అమలుకు గైడ్లైన్స్ రూపొందించాలి వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ను ఇవ్వాలి
4) అంగన్వాడిలకు సంక్షేమ పథకాలు అర్బన్ రూరల్ తేడా లేకుండా అందరికీ అమలు చేయాలి మరియు హెల్పర్లకు ప్రమోషన్లు నిర్దిష్టమైన గైడ్లైన్స్ రూపొందించి అమలు చేయాలి
5) పెండింగ్ లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టును వెంటనే భర్తీ చేయాలి
6) మే నెల అంతా వేసవి సెలవులు జీవో వెంటనే రిలీజ్ చేయాలి
7) లబ్ధిదారులందుకు బియ్యము ఆయలు కందిపప్పు క్వాంటిటీపెంచాలి
8) మిస్ చార్జీలు పెంచాలి ఉత్తంకే గ్యాస్ సరఫరా చేయాలి
9) ప్రీస్కూల్లో బలోపేతం చేయాలి ప్రీస్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలి ఐదు సంవత్సరాలలో పిల్లలందరూ అంగన్వాడి సెంటర్లో ఉండాలని జీవో చేయాలి ప్రీస్కూలు పిల్లలకు సాయంత్రము స్నాక్స్ ఇవ్వాలి తదితరు డిమాండ్స్ ని అందరూ నాయకులు వక్తలు మాట్లాడుతూ తెలియజేస్తూ కార్మికులకు అందరికీ జిల్లా కలెక్టర్ ఆఫీస్ రిలే నిరక్ష విజయవంతం చేయాలని కోరారు మరియు చలో విజయవాడ మార్చి రెండవ తేదీ ఆరి కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలని నాయకులందరూ కోరారు

## డాక్టర్ BR అంబెడ్కర్ విగ్రహ ఆవిష్కరణకు స్థలము కేటాయించాలని మండల అధికారులను డిమాండ్ చేసిన బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్



నందవరం(ఉదయం న్యూస్)

మండల కేంద్రంలో నందవరం లోని బిజెపి కార్యలయంలో పత్రికా సమావేశంలో గురురాజ్ దేశాయ్ మాట్లాడుచూ ఎన్నోఏళ్లుగా అంబెడ్కర్ అభిమానులు ప్రజలు వేచిచూస్తున్నటువంటి అంబెడ్కర్ విగ్రహావిష్కరణకు ఇంతవరకు స్థలము కేటాయించకపోవడం చాలా బాధాకరం అని అన్నారు.ప్రపంచంలోకెల్లా అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమయినటువంటి మన భారత దేశం యొక్క రాజ్యాంగాన్ని రచించినటువంటి మహనీయులకు మనమిచ్చే గౌరవం ఇదేనా ? అని ప్రశ్నించారు.నందవరం గ్రామంలో ఈ మహనీయుని కోసం కనీసం రెండు సెంట్ల స్థలం కూడా కేటాయించకపోవడం మనమంతా సిగ్గుపడాల్సిన విషయం, ఇదే నందవరం మండలంలోని గ్రామాలలో కూడ బ్రహ్మాండంగా అంబెడ్కర్ విగ్రహాలు ఆవిష్కరించడం జరిగింది అలాంటిది మన నందవరం గ్రామంలో ఇంతవరకు అంబెడ్కర్ విగ్రహనికి స్థలము కేటాయించకపోవటం విచారకరం. మన భారతీయులందరు స్వేచగా జీవిస్తున్నాము అంటే ఆలాగే బడుగు బలహీన వర్గాలకు సమన్యాయం చేస్తూ అన్నికులాలవారికి అన్నిమతాలవారికి సమానంగా రాజ్యంగాన్ని తయారు చేసిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ దీ= అంబెడ్కర్ ఈ విషయంలో ఎవరైన రాజకీయం చెయ్యాలని చూస్తే సహించేదిలేదని హెచ్చరించారు.
తొందరలొనే అంబెడ్కర్ విగ్రహానికి స్థలము కేటాయించాలని అధికారులను డిమండ్ చేశారు.అలాగే భారతీయ జనతా పార్టి కూడా ఈ విషయంలొ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని తెలియచేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామన్న గౌడు, బిజెపి ంఎ మోర్చా మండల మాజీ అద్యక్షుడు కె శివ, డానియల్, బి ప్రభాకర్, చాకలి హనుమన్న, బిజెపి మైనారిటి నాయకులు అబ్దుల్, సుభాన్, షబ్బీర్, మినల్ల, గారకాయల జయరాజు, విక్టర్, స్కూలు చైర్మన్ పి శివ మరియు సొషల్ మీడియ కన్వీనర్ దండు వీరేష్ పాల్గొన్నారు.

## మొబైల్ ఫోన్ల రికవరిలో అద్భుత ఫలితాలు సాధిస్తున్నా సిరిసిల్ల జిల్లా పోలీస్ యంత్రాంగం

ఉదయం న్యూస్ రాజన్న సిరిసిల్ల ప్రతినిధి



ఫిబ్రవరి 25 : జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో గత కొన్ని రోజుల నుండి పోయిన , చోరీకి గురైన సుమారు 6లక్షల రూ.విలువ గల 63 ఫోన్ల ఆచూకీ మన రాష్ట్రంలోనే కాకుండా పొరుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి రికవరీ చేసి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా బుధవారం రోజు సంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకు అందజేయడం జరిగింది.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ లేనిదే ఒక చిన్న లావాదేవీ కూడా చేయలేని, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్ వంటివి మొబైల్ లో సేవ్ చేసి పెట్టుకుంటారని తెలిసిన నేరగాళ్లు మొబైల్ దొంగిలించి,వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే,గూగుల్ పే తదితర మద్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే జజు×= పోర్టల్ ( ఫ్ట్రిజూం://ఞఞ.ఎవఅతీ.స్త్రశీజ.అఅ ) నందు బ్లాక్ చేసి, సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.సెల్ ఫోన్ దొంగలు దొంగిలించిన ఫోన్ లను మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని దొంగిలించబడిన ఫోన్ అని తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారని అన్నారు. ఎవరైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా జిల్లాలో పోయిన మొబైల్ ఫోన్స్ రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్ ,కానిస్టేబుల్ రాజాతిరుమలేష్ లను జిల్లా ఎస్పీ అభినందించారుపోయిన మొబైల్ ఫోను మళ్లీ దొరకదనుకున్న మొబైల్ ఫోన్ జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు జిల్లా ఎస్పీ కి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

ఉదయం న్యూస్



# అధికారవ్యవస్థ ప్రక్షాళన...!?



కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండేళ్లు కావస్తున్నా..ఇంకా అధికార వ్యవస్థపై పట్టురాలేదనే భావన అధికార కూటమిలో ఉంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత భారీగా అధికారులను బదిలీ చేసి, కొందరికి పోస్టింగ్‌లు ఇవ్వకుండా అట్టిపెట్టింది. ముఖ్యంగా పోలీసు, ఐఏఎస్ వర్గాల్లో ఇంకా కొంత మందికి పోస్టింగ్‌లు ఇవ్వలేదు. వారంతా గత ప్రభుత్వానికి అండగా నిలిచారని, జగన్ అక్రమాలకు, అవినీతికి, అరాచకాలకు వంతపాడారని వారిని పక్కన పెట్టారు. అయితే..వారిని పక్కన పెట్టినా...తమకు కావాల్సిన అధికారులను కూటమి ప్రభుత్వం నియమించుకున్నా..అధికార వ్యవస్థలో పట్టు చిక్కలేదు. ఏ అధికారి ఇది తమ ప్రభుత్వమని, ప్రభుత్వ పెద్దలు తమను నమ్మి కీలక బాధ్యతలు అప్పగించారని, ప్రభుత్వానికి మంచిపేరు తేవాలనే ఉద్దేశ్యం ఒక్కరికీ లేదనే భావన వివిధ వర్గాల్లో వ్యక్తం అవుతోంది. కీలకమైన సచివాలయంతో పాటు, వివిధ జిల్లాల కలెక్టర్లు, హెచ్‌ఓడిలు ప్రభుత్వ ఉద్దేశ్యాలను పక్కన పెట్టి స్వంత ప్రయోజనాల కోసం పాకులాడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పెట్టే రివ్యూ సమావేశాలకు,సమీక్షలకు హాజరై వందశాతం సంతృప్తి, 80శాతం సంతృప్తి అంటూ..ఆయనను మునగ చెట్టు ఎక్కిస్తున్నారు. దాంతో..ఆయన అదంతా నిజమేననుకుని సంబరపడిపోతున్నారు. వాస్తవానికి క్షేత్రస్థాయిలో పరిస్థితులు అంత సజావుగా లేవు. నిజం చెప్పాలంటే..ప్రతిపక్షనాయకుడిగా జగన్ లేకుండా ఇంకెవరైనా ఉండి ఉంటే..ఇప్పటికే ఈ ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటు చేసేవారేమోనన్నభావన ఉంది. ఇప్పుడు ప్రజలంతా జగన్ కంటే ఇది మెరుగైన ప్రభుత్వమే అన్న భావనతో వీళ్లు తప్పులు చేస్తున్నా..సహించి మౌనంగా ఉంటున్నారు. అయితే టిడిపి కార్యకర్తలు, నిజమైన సానుభూతిపరులు ఇప్పటికైనా సమయం మించి పోలేదని, అధికార వ్యవస్థను ప్రక్షాళన చేయాలని కోరుకుంటున్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇప్పుడు భారీగా అధికార వ్యవస్థను ప్రక్షాళన చేసే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మనస్సులో ఏముందో తెలియదు కానీ..ఇప్పటికిప్పుడు కొన్ని మార్పులు చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

**మార్చిలో నూతన సిఎస్**

ఈ నెలాఖరుకు ప్రస్తుతం సిఎస్‌గా ఉన్న విజయానంద్ సర్వీసు నుంచి రిటైర్ అవుతారు. ఆయన స్థానంలో సీనియర్ ఐఏఎస్ సాయిప్రసాద్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరిస్తారని ఇప్పటికే జీవో కూడా ఇచ్చేశారు. ఆయన నియామకం ఇక లాంఛనమే. అయితే..విజయానంద్‌కు ఓ మంచి పదవి ఇస్తారని సచివాలయ వర్గాల్లో ప్రచారం ఉంది. ఆయన సేవలను మళ్లీ విద్యుత్ రంగంలో వాడుకుంటారని అంటున్నారు. రాష్ట్ర విభజనకు ముందు నుంచి ఆయన విద్యుత్ రంగంలో ఏ ప్రభుత్వం ఉన్నా కీలకంగా ఉంటున్నారు. ఆయనపై కొన్ని ఆరోపణలు ఉన్నా..ఆయన సేవలను వాడుకోవాలని ఆయనకు కీలకమైన పదవి ఇస్తారంటున్నారు.

**సిఎంఓలో మార్పులు...!**

కాగా నూతన సిఎస్ వచ్చిన తరువాత సిఎంఓలో మార్పులు ఉంటాయంటున్నారు. ఇది ఎంత వరకు సాధ్యమవుతుందో తెలియదు. ఇప్పుడు ముఖ్యమంత్రి కార్యదర్శిగా ఉన్న రవిచంద్రను టీటీడీకి ఇన్‌ఛార్జి ఈఓగా నియమించారు. ఆయనను పూర్తిగా అక్కడికే పంపిస్తారనే ప్రచారం ఉంది. ఆయన స్థానంలో ముఖేష్‌కుమార్ మీనాను సిఎంఓకు తెస్తారంటున్నారు. అయితే..రవిచంద్రను మారిస్తే..ఇప్పుడున్న పరిస్థితులు మరింత దిగజారతాయనే భావన అధికార వర్గాల్లో ఉంది. సౌమ్యుడు, వివాదరహితుడు అయిన రవిచంద్రను కొనసాగిస్తారని భావన ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆయనను పిలిచి మరీ సిఎంఓలో నియమించుకున్నారని, టిటిటీకి మరో సమర్థవంతమైన అధికారిని నియమించే వరకూ రవిచంద్ర ఇన్‌ఛార్జిగా ఉంటారని, తరువాత ఆయన తనస్థానంలోనే ఉంటారనే ప్రచారం ఉంది. కాగా సిఎంఓలో ఉన్న మరో ఇద్దరు యువ ఐఏఎస్‌లను కూడా మారుస్తారంటున్నారు. ఇది చాలా కాలంగా జరుగుతోన్న ప్రచారమే. అయితే..రానున్న రోజుల్లో అధికార మార్పిడి జరిగితే ముఖ్యమంత్రి కార్యాలయ స్వరూపమే మారిపోతుందన్న ప్రచారమూ ఉంది.

**కలెక్టర్ల బదిలీలు...!**

కాగా ఇటీవల ఏర్పాటు చేసిన రెండు జిల్లాలకు కలెక్టర్లను నియమించాల్సి ఉంది. ఆయా జిల్లాలకు కలెక్టర్లను నియమిస్తూ మరి కొందరు కలెక్టర్లను బదిలీ చేస్తారంటున్నారు. ముఖ్యంగా రాజధాని ప్రాంతంలోని రెండు జిల్లాల కలెక్టర్లను బదిలీ చేస్తారంటున్నారు. వీరితో పాటు గోదావరి జిల్లాలకు చెందిన మరో ఇద్దరిని, రాయలసీమ ప్రాంతంలోని కీలకమైన జిల్లా కలెక్టర్‌నూ బదిలీ చేస్తారంటున్నారు. కాగా ఓ యువ ఐఏఎస్ ధీర్ఘకాలిక సెలవుపై వెళతారనే ప్రచారం ఉంది. వ్యక్తిగత కారణాలతో ఆయన సెలవుపై వెళతారంటున్నారు. మొత్తం మీద..మార్చి నెలలో అధికార వ్యవస్థలో కీలకమైన మార్పులు జరుగుతాయనే ప్రచారం ఉంది.

# ప్రజల పాలిట పాలకూట విషం

కల్తీకి కాదేదీ అర్హం అన్న రీతిలో... ఆహారా పదార్థాల కల్తీ విపరీతం అయ్యింది. అడపాదడపా దాడుల్లో కల్తీలు బయటపడుతున్నా కఠిన చర్యలు కనిపించడం లేదు. కల్తీ చేస్తున్న దగుల్బాజీల్లో భయం కనిపించడం లేదు. కల్తీ కల్లుకు బలవుతున్నారు. కల్తీ మద్యానికి బలవుతున్నారు. ఫుడ్ పాయిజనింగ్‌కు బలవుతున్నారు. చివరకు పాలు కూడా కల్తీ చేస్తున్నారు. యూరియా లాంటివి కలిపి కృత్రిమ పాలతో ప్రజల ప్రాణాలు తోడేస్తున్నారు. నిత్యం తాగే పాలను సైతంకల్తీ చేస్తున్న ఘటన వెలుగులోకి రావడం దారుణం. కల్తీ పాల కారణంగా ఇప్పటికే ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరికొందరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి ఐదుగురు మరణించడం బాధాకరం. స్వచ్ఛతకు మారుపేరుగా పాలను పేర్కొంటారు. అటువంటి పాలను అమితమైన లాభార్జన కోసం కాలకూట విషం కావించడం అమానవీయం. ఒకప్పుడు పాలల్లో నీళ్లు కలపడాన్ని పెద్ద నేరంగా పరిగణించేవారు. ఇప్పుడు పాలంటే హడలెత్తే స్థితికి కల్తీ దందా చేరుకోవడం ఆందోళన కలిగిస్తుంది. పాలు ప్రజలకు నిత్యావసర వస్తువు. పసికందుల దగ్గర నుంచి వృద్ధుల వరకు పాలే జీవనాధారం. పాలు తాగితే చాలా వరకు మన శరీరానికి కావాల్సిన సంపూర్ణ పోషకాలు సమకూరుతాయన్నది ఆరోగ్య నిపుణుల మాట. అటువంటి పాల వ్యాపారంపై ప్రభుత్వ నియంత్రణ అంతంత మాత్రమే. ఎవరైనా డెయిరీ పెట్టవచ్చు. పాలు సరఫరా చేయవచ్చు. అందులో ఏం కలుస్తున్నాయో తెలియడం లేదు. నేరుగా గేదె పాలు పోస్తున్నారన్న నమ్మకంతో ప్రజలు డబ్బాల్లో వచ్చే పాలను ఆశ్రయిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు అడ్రస్ లేకుండా పోయారు. వాటిపై పర్యవేక్షణ ఎవరిదన్న విషయం తెలియదు. కాలం చెల్లిన, నాసిరకం, కల్తీ పాలను గుర్తించే వ్యవస్థ అసలు ఉందా అన్నదే అనుమానం. గతంలో రైతులు తమకు తాముగా నిర్వహించుకునే సహకార వ్యవస్థ బలంగా ఉన్నప్పుడు పాల కల్తీ ఉండేది కాదు. ఎప్పుడైతే ప్రైవేటు డెయిరీలు పుట్టగొడుల్లా పుట్టుకొచ్చాయో అప్పటి నుంచి కల్తీ విచ్చలవిడైందన్న ఆరోపణలు బాగా ముందుకొచ్చాయి. పాడి–పంట.. గ్రామీణ ప్రాంతాల్లో రైతుతో విడదీయరాని బంధం. గ్రామీణ మహిళలే పాడిని నిర్వహిస్తారు. కానీ కష్టపడి పాలను ఉత్పత్తి చేసిన రైతుకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. వారి వద్ద నుంచి పాలను సేకరించిన ప్రైవేటు డెయిరీలకు మాత్రం లాభాల పంట పండుతుంది. రోజూ ఉత్పత్తవుతున్న పాలల్లో ప్రైవేటు, సహకారం రెండూ కలిపినా కూడా సంఘటితరంగం కిందికొచ్చేవి సగం కూడా లేదన్నది ప్రభుత్వ అంచనా. ప్రభుత్వం దశలవారీగా సహకార రంగాన్ని నిర్వీర్యం చేయడంతో ప్రైవేటు ఆధిపత్యం అంతకంత కూ పెరుగుతోంది. డెయిరీల మధ్య అనారోగ్య పోటీ నెలకొంది. డెయిరీ ప్రైవేటీకరణ కాస్తా కార్పొరేటీకరణ బాట పట్టింది. ఎప్పుడైతే పరిస్థితి మారిందో చిన్నా చితకా డెయిరీలు సైతం లాభాల కోసం అడ్డదారులు తొక్కుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నాయి. రాష్ట్రంలో పాడిపశువుల సంఖ్యపై అనుమానా లున్నాయి. ప్రజల ఆరోగ్యాలను హరించే సింథటిక్ పాలు, యూరియా వంటి రసాయనాలతో తయారు చేసిన పాలు మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నాయన్న ఫిర్యాదులొస్తున్నాయి. పాల వ్యాపారులు ఏకంగా కృత్రిమ పాలను ఉత్పత్తి చేస్తున్నట్లు కనిపిస్తుంది. దీనికితోడు తనిఖీ బాధ్యతను ఆయా సంస్థలకే వదిలేసినట్లు కనిపిస్తుంది. పాలతో సహా యావత్ ఫుడ్ సేఫ్టీ బాధ్యత ప్రభుత్వానిదే అయినా ఎక్కడా అజమాయిషీ కనిపించడం లేదు. . అందుకు పటిష్టమైన వ్యవస్థ అవసరం. లేదంటే ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందనడానికి రాజయమండ్రి ఘటనే నిదర్శనం. రాజమహేంద్రవరం కేసులకు సంబంధించిన ఇప్పటికీ ఇద్దరు వెంటిలేటర్‌పై ఉండగా, ఎనిమిది మంది తీవ్ర అనారోగ్య సమస్యలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఒకే వ్యక్తి నుంచి పాలు కొనుగోలు చేసిన వారిలో ఈ వ్యాధి ముదరి ఆస్పత్రి పాలయ్యారు. అనూరియా అంటే మూత్ర విసర్జన ఆగిపోవడం వంటి జబ్బుతో పలువురు ఆస్పత్రిలో చేరారు. రాజమండ్రి నగర శివారుకు చెందిన డజను మంది అనూరియా లక్షణాలతో ఆదివారం ఒకేసారి ఆస్పత్రులల్లో చేరడంతో కలకలం లేచింది. పరిస్థితి డయాలసిస్, కిడ్నీల ఫెయిల్యూర్ వరకు వెళ్లడంతో స్థానిక ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. అనారోగ్యం పాలైన వారు వృద్ధులు, చిన్నారులే కావడం పెద్ద విషాదం. అప్రమత్తమైన అధికార యంత్రాంగం కారణాలను అన్వేషించే పనిలో పడింది. కోరుకొండ మండలం పర్సాపురం గ్రామానికి చెందిన వరలక్ష్మి డెయిరీ నుంచి సరఫరా అయిన కల్తీ పాలే పలువురి అస్వస్థతకు మూలమని ప్రాథమికంగా గుర్తించారు. డెయిరీ నిర్వాహకుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని కూపీ లాగుతున్నారు. కల్తీ పాల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణకు ఆదేశించడం తో పాటు బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.పది లక్షల ఎక్స్‌గ్రేషియా, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నవారి పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తానని పేర్కొంది. ఈ మేరకు శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు, శాసన మండలిలో హోం మంత్రి అనిత ప్రకటనలు చేశారు. దీనిని ఇంతటితోనే విదిలేస్తే సరిపోదు. పాల సరఫరాచేస్తున్న వారిపై నిఘా పెట్టాలి. కల్తీ పాల వ్యవహారాన్ని గుర్తించాలి. నిజానికి పాడిగేదెలు ఎన్ని ఉన్నాయి..ఎక్కడెక్కడ నుంచి పాలు వస్తున్నాయో వివరాలను ప్రభుత్వం వద్ద నమోదు చేసుకునేలా చేస్తే మంచిది. పాల కల్తీ జనాన్ని కలవర పరుస్తోంది. కాసుల కక్కుర్తితో కొందరు ఈ పాపానికి ఒడిగడుతున్నారు. అనుమతి లేని కేంద్రాలను నడుపుతూ జనం ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. పటిష్ఠ తనిఖీలు, కఠిన శిక్షలు లేకపోవడంతో పాల కల్తీకి అడ్డుకట్ట పడడం లేదు. జిల్లాల్లో అవసరాలకు, ఉత్పత్తికి భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్యాకేజ్డ్ పాల ద్వారా కొంత అవసరాలు తీరుతుండగా.. మిగతా పాలు ఎక్కడివనే తీవ్ర అనుమానాలు రేకెత్తుతున్నాయి. వినియోగానికి అనుగుణంగా ఉత్పత్తి లేకపోవడంతో కొందరు కాసుల కక్కుర్తితో కల్తీకి పాల్పడుతున్నారు. రెండు లీటర్ల పాలల్లో యూరియా, బియ్యం పిండి, సోడా వంటివి కలిపి 5 నుంచి 6 లీటర్లుగా తయారు చేస్తున్నారు. ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లపై నిషేధమున్నా.. పాల దిగుబడి పెంపునకు రహస్యంగా తెచ్చి గేదెలకు ఇస్తున్నారు. గ్లూకోజ్, సోడియం, హైడ్రాక్సైడ్, గంజి పౌడరు, జంతువుల కొవ్వు కొన్ని రకాల పాల పొడులను పాలలో కలిపేస్తున్నారు. రసాయనాలతో వ్యాధుల ముప్పు: కల్తీ పాలతో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. చిక్కదనం కోసం వాడే యూరియా మూత్రపిండాలను దెబ్బతీస్తుంది. నిల్వ కోసం కలిపే వాడే ఫార్మలిన్ అనే రసాయనంతో జీర్ణకోశ వ్యవస్థ అస్తవ్యస్తమవుతుంది. రసాయనాలతో ఉదర, కాలేయ సంబంధిత సమస్యలొస్తాయి. రాజమండ్రిలో మాత్రమే ఇప్పుడు బయటపడ్డది. ప్రభుత్వం మేలుకోకుంటే మరిన్ని ఘటనలు రావచ్చు.

# గణపతి ఆచూకీ కనుగొన్న పోలీసులు

**నేపాల్‌లో ప్రవాసంలో ఉన్నట్లుగా గుర్తింపు**

హైదరాబాద్‌కొన్ని దశాబ్దాల పాటు మావోయిస్టు పార్టీని నడిపించిన అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు ఆచూకీ లభ్యమైంది. గత కొన్నేళ్లుగా భారత్ పొరుగునున్న నేపాల్‌లో ఆయన మకాం వేశారు. తీవ్ర అనారోగ్యంతో ఆయన బాధపడుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన నడవలేని పరిస్థితిలో ఉన్నారు. అయితే గణపతిని భారత్‌కు రప్పించేందుకు తెలంగాణ పోలీసులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. వృద్ధాప్యం కారణంగా మావోయిస్టు పార్టీ కార్యదర్శి పదవిని గణపతి వదిలిపెట్టిన సంగతి తెలిసిందే. మరో వైపు హైదరాబాద్‌లో పోలీస్ ఉన్నతాధికారుల ఎదుట నలుగురు కీలక మావోయిస్టులు లొంగిపోనున్నారు. మావోయిస్టు కేంద్ర కమిటీ సెక్రటరీ దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావు, కేంద్ర కమిటీ సభ్యులు మల్లా రాజిరెడ్డితోపాటు నున్నె నరసింహారెడ్డిలు లొంగిపోనున్నారు. ఇటీవల ఆసీఫాబాద్ అడవుల్లో ఎస్ఐబీ ఎదుట దేవ్ జీతోపాటు మల్లా రాజిరెడ్డి లొంగిపోయిన సంగతి తెలిసిందే. అదీకాక దేవ్ జీతోపాటు పలువురు అగ్రనేతలు మధ్యప్రదేశ్ నుంచి ఛత్తీస్‌గఢ్ తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టలకు చేరుకున్నారంటూ నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. ఈ నేపథ్యంలో కర్రెగుట్టల ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహించాయి. ఈ సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మరణించిన విషయం విదితమే.2026, మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశిరచుకొంది. ఆ దిశగా వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. దీంతో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లో భద్రతా బలగాలు నిరంతరం కూంబింగ్ చేపట్టాయి. ఈ సందర్భంగా జరిగిన పలు ఎన్‌కౌంటర్లలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. వేలాది మంది ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. పలువురు అరెస్టయ్యారు. భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లలో పలువురు అగ్రనేతలు సైతం మృతి చెందిన సంగతి తెలిసిందే. అయితే మావోయిస్టు అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణరావు పోలీసులకు చిక్కితే.. మావోయిస్టు పార్టీ చరిత్రగా మిగిలిపోయే అవకాశం ఉందనే ఒక చర్చ సాగుతోంది.

# కష్టపడిన ప్రతి ఒకరికి న్యాయం చేస్తా.

**కార్యకర్తలే నా బలం.**

**ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరూపాక్షి.**



హోళగుంద,ఉదయం న్యూస్:మండల కేంద్రంలో బుధవారం స్థానిక ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరూపాక్షి పార్టీ నాయకులు,కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ముందుగా ఎమ్మెల్యే బూసినే విరూపాక్షికి పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున టపాసులు కాల్చి పూలమాలలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.పార్టీ సంస్థాగత నిర్మాణం హోళగుంద మండలంమన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ నుండి ఇప్పటి వైసీపీ పార్టీ వరకు హొళగుంద మండల ప్రజలు మెజారిటీ ఇస్తూనే వచ్చారన్నారు.అంతేకాకుండా హొళగుంద మండల ప్రజలు నన్ను ఎంతగానో ఆదరిస్తున్నారని చెప్పారు.మొన్నటి ఎన్నికలో నాకు ఎక్కువ మెజార్టీ ఇచ్చిన మండలం హొళగుంద మండలమని గుర్తు చేశారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో ఆలూరు నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో సర్పంచులు మరియు ఎంపీటీసీలకు నామినేషన్ వేసి గెలుస్తామన్నారు.అలాగే గ్రామాలలో వైసీపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు అందరూ కలిసి కలిసికట్టుగా సర్పంచులను ఎంపిటిసిలను గెలిపించాలని కోరారు.అంతేకాకుండా ఆలూరు నియోజకవర్గంలో ప్రధానంగా రెండు సమస్యలు త్రాగునీరు మరియు రోడ్డు బాగు చేయాలని పార్టీ అధినేత వైస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లానని రాబోయే రోజుల్లో ఖచ్చితంగా నేను ముఖ్యమంత్రి అవ్వగానే ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి చేసే బాధ్యత నాది అని నాకు మాట ఇచ్చారు తెలియజేశారు.మరియు రాష్ట్రంలో అరచకపాలన తప్ప సంక్షేమ పాలన లేదన్నారు.సూపర్ సిక్స్ హామీలు ఊసే లేదన్నారు.సూపర్ సిక్స్ హామీలు అట్టర్ ప్లాప్ అయ్యాయన్నారు.ముఖ్యంగా నా ఒక్క మాటతో సమావేశానికి వచ్చిన పార్టీ నాయకులకు,కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ షఫీయుల్లా,ఎంపీపీ తనయుడు ఈసా,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప,జిల్లా ఉపాధ్యక్షులు

గిరి,ఎంపీటీసీ శివన్న,షేక్షవలి,మల్లయ్య మంజునాథ నాయక్,వార్డు

మెంబర్ ఖాదర్ భాష, సర్పంచులు మౌలాలి కళింగప్ప రామ్ నాయక్ కో కన్వీనర్ కన్నయ్య లక్ష్మణ,సీనియర్ నాయకులు రామకృష్ణ,కాకి పక్కిరప్ప, గోవిందు మృత్యుంజయ,పాల్తూరు గోవింద కృష్ణయ్య మల్లికార్జున కొండ అమ్రేష్ సిద్దయ్య జడ్డప్ప యబ్బటం శ్రీనివాస్ రెడ్డి ఆనంద్ గిరి ఎర్రి స్వామి శంభు లింగ ఈశ్వర్ చంద్ర ఈరన్న ఇమామ్ హుస్సేన్ మోనేష్ రామ్ తుల్లా మఠం మహేష్ గ్రామాల వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు తదితరులు. పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అసెంబ్లీలో నరసరావుపేట విద్యార్థుల సందడి

**ఎమ్మెల్యే డాచదలవాడ అరవింద బాబు ప్రోత్సాహం**

**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 25 :**



బుధవారం రాష్ట్ర శాసనసభలో విద్యార్థుల సందడి కనిపించింది. రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మరియు కళాశాలలకు చెందిన సుమారు 150 మంది విద్యార్థులు అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించారు. సభ నిర్వహణ తీరు, ప్రజా ప్రతినిధుల చర్చలు, నిర్ణయాల ప్రక్రియను విద్యార్థులు ఎంతో ఆసక్తిగా గమనించారు. శాసనసభ కార్యకలాపాలను ప్రత్యక్షంగా చూడటం తమకు ఎంతో ప్రేరణనిచ్చిందని విద్యార్థులు తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట పట్టణానికి చెందిన ఒకలాండ్ స్కూల్ విద్యార్థులు కూడా పాల్గొన్నారు. స్కూల్ చైర్మన్ హనుమంతరావు ఈ అవకాశానికి నరసరావుపేట ఎమ్మెల్యే డా??చదలవాడ అరవింద బాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులతో కలిసి మంత్రి సవితమ్మ మరియు ఎమ్మెల్యే డా??చదలవాడ అరవింద బాబు మాట్లాడి, వారి భవిష్యత్తు లక్ష్యాలపై ప్రోత్సాహం అందించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పై అవగాహన పెంపొందించుకోవాలని, భవిష్యత్తులో సమాజానికి సేవ చేసే నాయకులుగా ఎదగాలని ఎమ్మెల్యే డా??చదలవాడ విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భనం విద్యార్థుల్లో ప్రజాస్వామ్యంపై అవగాహన పెంచి, ప్రజాసేవ పట్ల ఆసక్తిని పెంచేలా నిలిచింది.

## దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ధూపదీప పూజా సామాగ్రి పంపిణీ.

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



శిరివెళ్ల మండల పరిధిలోని పలు హిందూ దేవాలయాలను గుర్తించి దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యం ధూప దీపం వెలగాలన్న సదుద్దేశంతో దానాధర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షులు ఏ నాగమల్లేశ్వరారెడ్డి ధూప దీప పూజా సామాగ్రిని బుధవారం పంపిణీ చేశారు .

ఈ సందర్భంగా నాగ మల్లేశ్వర రెడ్డి మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుండి దాతల సహకారంతో ఆంధ్రప్రదేశ్లో ఐదువేల దేవాలయాలకు దాన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దూప దీప పూజా సామాగ్రిని అందించడం జరుగుతున్నదన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగంగానే ఈమాసంలో కూడా దానాధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శిరివెళ్ల మండలంలోని కొన్ని దేవాలయాలకు ధూపదీప నైవేద్యాలను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. గత ఏడు సంవత్సరాలు నుండి సుమారు 5000 దేవాలయాలకు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా గత సంవత్సరం శిరివెళ్ల మండలంలో దాదాపుగా 70 దేవాలయాలకు కార్తీకమాస సందర్భంగా ధూపదీప పూజా సామాగ్రి అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ కమిటీ సభ్యులు అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

## 2026–27 సంవత్సరానికి జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ

**ఉదయం న్యూస్ నంద్యాల**



2026 –27 సంవత్సరానికి గాను జిల్లాలోని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అక్రిడిటేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ జి. రాజకుమారి బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో అందజేశారు.జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ తొలి సమావేశంలో ఆమోదం పొందిన మొత్తం 508 మంది పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అక్రిడిటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న మిగిలిన పాత్రికేయుల అర్హతలను పరిశీలించి, తదుపరి కమిటీ సమావేశంలో వారికి కూడా మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. మొదటి జాబితాలో ఆమోదం పొందిన పాత్రికేయులు సంబంధిత డీఐపీఆర్ఓ కార్యాలయం నుండి తమ అక్రిడిటేషన్ కార్డులను స్వీకరించి, ప్రభుత్వం కల్పించిన ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఐపీఆర్ఓ, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.డిఐపీఆర్ఓ, నంద్యాల వారి ద్వారా జారీ




# ఇన్వెస్టర్ల సంపదను డబుల్ చేసిన మ్యూచువల్ ఫండ్లు ఇవే..

మ్యూచువల్ ఫండ్లలో ఇన్వెస్ట్ వారి సంఖ్య ఏటా పెరుగుతోందని చెప్పొచ్చు. గత నెలలో ఏకంగా రూ. 26,866 కోట్ల మేర పెట్టుబడులు రావడం విశేషం. న్యూ ఫండ్ ఆఫర్, థీమ్యాటిక్ ఫండ్స్ దీంట్లో కీలక పాత్ర వహించాయి. అయితే ఇప్పుడు మ్యూచువల్ ఫండ్స్‌లో గత 3 సంవత్సరాల వ్యవధిలో ఇన్వెస్టర్ల సంపదను రెట్టింపు చేసిన స్కీమ్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ఈక్విటీ మార్కెట్లలో దేశీయ ఇన్వెస్టర్ల పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతోంది. పెట్టుబడిదారుల్లో ఆసక్తి పెరుగుతున్న క్రమంలో మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు ప్రతి ఏటా పెరుగుతున్నాయి. గత నెలలో రూ. 26,866 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. జనవరి వచ్చిన రూ. 21 వేల కోట్లతో పోలిస్తే ఫిబ్రవరిలో 23 శాతం పెరిగాయి. ఇక మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ నిర్వహణలో ఉన్న ఆస్తుల విలువ ఫిబ్రవరి చివరి నాటికి రూ. 54,54,214.13 కోట్లకు పెరిగింది. ముఖ్యంగా సిప్ ద్వారా వస్తున్న పెట్టుబడులే పెరిగాయి. కొత్త సిప్ అకౌంట్లు గత నెలలో 49,79,431 ప్రారంభం కావడం విశేషం. మ్యూచువల్ ఫండ్లతో బంపర్ రిటర్న్స్ వస్తాయని తెలిసిందే. ఇక్కడ కాంపౌండ్ ఇంట్రెస్ట్ కీలక పాత్ర పోషిస్తుంటుంది. వడ్డీపై వడ్డీ రావడంతో ఏటా రాబడి పెరుగుతూనే ఉంటుంది. స్టాక్ మార్కెట్లతో పోలిస్తే ఇక్కడ రిస్క్ కాస్త తక్కువ ఉంటుందని చెప్పొచ్చు. అందుకే దీంట్లో ఎక్కువగా సిప్ (క్రమానుగత పెట్టుబడులు) పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఇప్పుడు గడిచిన మూడేళ్లలో పెట్టుబడిదారుల సంపదను రెట్టింపు చేసినటువంటి ఫండ్ స్కీమ్స్ ఏమున్నాయో చూద్దాం.

క్వాంట్ స్మాల్ క్యాప్ ఫండ్.. మ్యూచువల్ ఫండ్లలో క్వాంట్ స్కీమ్‌కు మంచి డిమాండ్ ఉంటుంది. ఎక్కువ రిటర్న్స్ ఇందులో వస్తుంటాయి. 3 సంవత్సరాల వ్యవధిలో క్వాంట్ స్మాల్ క్యాప్ ఫండ్ 196 శాతం రిటర్న్స్ అందించింది. అంటే ఇక్కడ రూ. లక్ష పెట్టుబడి రూ. 2.95 లక్షలుగా మారింది.

క్వాంట్ మిడ్ క్యాప్ ఫండ్.. ఇది మూడేళ్ల కాలంలో 158 శాతం రిటర్న్స్ అందించగా.. రూ. లక్ష పెట్టుబడిని రూ. 2.58 లక్షలు చేసింది. క్వాంట్ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ – 3 సంవత్సరాల్లో ఈ స్కీమ్ 144 శాతం రిటర్న్స్ అందించగా.. లక్ష పెట్టుబడి పెట్టిన వారికి రూ. 2.43 లక్షలొచ్చాయి.

నిప్పన్ ఇండియా స్మాల్ క్యాప్ ఫండ్– ఇది 143 శాతం రిటర్న్స్ ఇచ్చింది. లక్ష పెట్టుబడిని మూడేళ్లలోనే రూ. 2.43 లక్షలుగా మలిచింది. స్మాల్ క్యాప్ ఫండ్ మూడేళ్లలో 138 శాతం రిటర్న్స్ ఇవ్వగా లక్షకు రూ. 2.38 లక్షలొచ్చాయి.

క్వాంట్ ఈఎల్ఎస్ఎస్ టాక్స్ సేవర్ ఫండ్ కూడా 3 సంవత్సరాల కాలంలో 134 శాతం పెరగ్గా.. లక్ష పెట్టుబడిని రూ. 2.33 లక్షలు చేసింది.

మోతీలాల్ ఓస్వాల్ మిడ్ క్యాప్ ఫండ్ 132 శాతం రిటర్న్స్ అందించగా.. లక్ష పెట్టుబడిపై రూ. 2.32 లక్షలొచ్చాయి. స్మాల్ క్యాప్ ఫండ్‌లో రూ. లక్షపై రూ. 2.26 లక్షలొచ్చాయి. అంటే ఇక్కడ 127 శాతం రిటర్న్స్ మూడేళ్లలోనే పొందారు ఇన్వెస్టర్లు. క్వాంట్ లార్జ్ అండ్ మిడ్ క్యాప్ ఫండ్– 3 సంవత్సరాల కాలంలో ఈ మ్యూచువల్ ఫండ్ స్కీమ్ 125 శాతం లాభాలు ఇవ్వగా.. రూ. లక్ష పెట్టినోళ్లకు రూ. 2.25 లక్షలు అందాయి. ఫ్రాంక్లిన్ ఇండియా స్మాలర్ కంపెనీస్ ఫండ్ 3 ఏళ్లకు 122 శాతం రిటర్న్స్ అందించగా లక్ష పెట్టుబడిని రూ. 2.21 లక్షలుగా మలిచింది.

# వారి కోసం ఎస్‌బీఐ స్పెషల్ స్కీమ్.. ఎక్కువ వడ్డీ దీంట్లోనే..

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన కస్టమర్ల కోసం ఎన్నో రకాల స్కీమ్స్ తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అత్యధిక వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తూ స్పెషల్ పథకాలు కూడా ప్రవేశపెట్టింది. వీటిల్లో అమృత్ కలశ్, సర్వోత్తమ్ ఎఫ్‌డీ, ఎస్‌బీఐ వీకేర్ వంటి స్కీమ్స్ వంటివి ఉన్నాయి. సీనియర్ సిటిజెన్ల కోసం ఉద్దేశించిన వీకేర్ పథకం గురించి ఇప్పుడు చూద్దాం. సీనియర్ సిటిజెన్ల కోసమే భారతీయ స్టేట్ బ్యాంక్ ఒక స్పెషల్ స్కీమ్ తీసుకొచ్చింది. అదే వీకేర్. సీనియర్ సిటిజెన్లకు ఈ పథకంలో భాగంగా రెగ్యులర్ డిపాజిట్లతో పోలిస్తే అధిక వడ్డీ అందిస్తుంది. 5 సంవత్సరాల నుంచి పదేళ్ల వ్యవధి డిపాజిట్లపై ప్రస్తుతం ఈ స్కీంలో ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తోంది ఎస్‌బీఐ. ఈ స్కీమ్స్‌ను పరిమిత కాలవ్యవధితో తీసుకొస్తుంటాయి. ఇందులో చేరేందుకు గడువు ముగుస్తోంది. గతంలో కస్టమర్ల డిమాండ్ నేపథ్యంలో పలుమార్లు ఈ పథకాల గడువుల్ని పొడిగించిన ఎస్బీఐ.. మరి ఇప్పుడు పొడిగిస్తుందో లేదో చెప్పడం కష్టం. ప్రస్తుతానికి అయితే 2024, మార్చి 31 వరకు మాత్రమే ఈ ఆఫర్ అందుబాటులో ఉంది. ఈ మేరకు బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్‌లో ఉంది. ఫ్రెష్ డిపాజిట్స్ సహా రెనివల్ చేసుకునేవారికి కూడా ఈ స్కీమ్ వర్తిస్తుందని ఎస్బీఐ వెల్లడించింది. సాధారణంగా ఎస్‌బీఐ సహా ఇతర ఏ బ్యాంకులు అయినా జనరల్ సిటిజెన్లతో పోలిస్తే సీనియర్ సిటిజెన్లకు 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ ఎక్కువ అందిస్తుంటాయి. కూడా అలాగే ఆఫర్ చేస్తోంది. ఈ బ్యాంకు ఇప్పుడు సీనియర్ సిటిజెన్లకు వారం రోజుల నుంచి 10 సంవత్సరాల వ్యవధి డిపాజిట్లపై కనిష్ఠంగా 4 శాతం నుంచి 7.50 శాతం వరకు వడ్డీ అందిస్తోంది. అత్యధికంగా ఎస్బీఐ వీకేర్ స్పెషల్ ఎఫ్‌డీపైనే 7.50 శాతం వడ్డీ అందిస్తోంది. వీకేర్ స్పెషల్ ఎఫ్డీ టెన్యూర్ 5 నుంచి 10 ఏళ్లుగా ఉంటుంది. ఈ టెన్యూర్ డిపాజిట్‌పైనే అత్యధిక వడ్డీ అందుతోంది. దీంట్లో రూ. లక్ష జమ చేస్తే ఎంతొస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం. ఉదాహరణకు ఎస్బీఐ వీకేర్ స్కీమ్‌లో ఐదేళ్ల టెన్యూర్‌కు ఇప్పుడు రూ. లక్ష డిపాజిట్




చేసినట్లయితే ప్రస్తుతం ఉన్న 7.50 శాతం వడ్డీ లెక్కన మెచ్యూరిటీకి మీ చేతికి రూ. 44,995 వడ్డీ వస్తుంది. మీ చేతికి మొత్తం రూ. 1,44,995 అందుతుంది. అదే రూ. 5 లక్షలు డిపాజిట్ చేసినట్లయితే వడ్డీతో కలిపి మీ చేతికి రూ. 7,24,974 వస్తుంది.

ఇక ఈ బ్యాంకుల గురించి చూస్తే సీనియర్ సిటిజెన్లకు 7 నుంచి 45 రోజుల డిపాజిట్లపై 4 శాతం వడ్డీ, 46 రోజుల నుంచి 179 రోజుల పై 5.25 శాతం వడ్డీ వస్తుంది. 180–210 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 6.25 శాతం వడ్డీ, 211 రోజుల నుంచి ఏడాది లోపు డిపాజిట్లపై 6.50 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఏడాది నుంచి రెండేళ్ల డిపాజిట్లపై 7.30 శాతం, రెండేళ్ల నుంచి మూడేళ్ల డిపాజిట్లపైనా 7.50 శాతం వడ్డీ అందుతోంది. ఎస్‌బీఐ ఇతర స్పెషల్ స్కీమ్స్ విషయానికి వస్తే 400 రోజుల టెన్యూర్‌తో ఎస్‌బీఐ అమృత్ కలశ్ పథకం ఉంది. దీంట్లో రెగ్యులర్ సిటిజెన్లకు 7.10 శాతం, సీనియర్ సిటిజెన్లకు 7.60 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఈ స్కీం లాస్ట్ డేట్ కూడా 2024, మార్చి 31గానే ఉంది. ఎస్‌బీఐ గ్రీన్ డిపాజిట్లను కూడా ఆఫర్ చేస్తోంది. ఇందులో సీనియర్ సిటిజెన్లకు 1111, 1777, 2222 రోజుల టెన్యూర్ డిపాజిట్లపై వరుసగా 7.15 శాతం, 7.15 శాతం, 7.40 శాతం వడ్డీ వస్తోంది. సీనియర్ సిటిజెన్లకు ఎస్‌బీఐ సర్వోత్తమ్ ఎఫ్‌డీ కింద ఏడాది టెన్యూర్‌పై 7.60 శాతం, రెండేళ్ల టెన్యూర్‌పై 7.90 శాతం వడ్డీ అందుతోంది.

# సిబిల్ స్కోరు లేకున్నా ఈజీగా రుణం పొందొచ్చు

భారత్‌లోని అన్ని బ్యాంకుల్లో దాదాపు అన్ని రకాల లోన్లు అందుబాటులో ఉంటాయి. హోం లోన్, వెహికిల్ లోన్, పర్సనల్ లోన్ ఇలా ఏది కావాలన్నా సిబిల్ స్కోరు అనేది తప్పనిసరి అన్న సంగతి తెలిసిందే. అయితే సిబిల్ స్కోరు లేకుండా కూడా పర్సనల్ లోన్ పొందే అవకాశం ఉంటుందా. క్రెడిట్ స్కోరు లేకున్నా కొన్ని ప్రత్యేక అంశాల్ని పరిగణనలోకి తీసుకొని లోన్లు అందిస్తుంటాయి. అత్యవసర సమయాల్లో డబ్బు కావాలంటే పర్సనల్ లోన్లు ఉపయోగకరంగా ఉంటాయని చెప్పొచ్చు. తక్షణమే లోన్ కావాలంటే.. బ్యాంకులు మొదట చెక్ చేసేది అర్హతలు. అర్హతల విషయానికి వస్తే మొదట మంచి ఆదాయం ఉండాలి. మంచి సిబిల్ స్కోరు ఉండాలి. ఏ బ్యాంక్ అయినా లోన్ ఇచ్చే ముందు.. సదరు దరఖాస్తుదారు క్రెడిట్ హిస్టరీ (రుణ చరిత్ర) తెలుసుకుంటుంది. గతంలో మీరు తీసుకున్న లోన్ వివరాలు, గత చెల్లింపుల చరిత్ర, క్రెడిట్ కార్డుల వినియోగం ఇలా అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని లోన్




ఇవ్వాలా వద్దా అని చూస్తుంటాయి. అయితే సిబిల్ స్కోరు లేకుండా లోన్ పొందొచ్చా? ఈ ఛాన్స్ ఉంది. అదెలాగో చూద్దాం.

సిబిల్ స్కోరు లేకున్నా లోన్ ఇవ్వాలంటే బ్యాంకులు రిస్క్‌గా భావిస్తాయి. అయితే కొన్ని బ్యాంకులు, ఇతర నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు మాత్రం సిబిల్ స్కోరు లేకున్నా లోన్ ఆఫర్ చేస్తుంటాయి. దీని కోసం కొన్ని ప్రత్యేక పద్ధతుల్ని అనుసరిస్తుంటాయి. ఇక్కడ మీరు లోన్ తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని.. మీ శాలరీ స్లిప్స్, బ్యాంక్ స్టేట్‌మెంట్స్‌ను బట్టి అంచనా వేసి లోన్ మంజూరు చేయొచ్చు. మీకు ఏదైనా బ్యాంకులో శాలరీ అకౌంట్ ఉంటే.. మీ ఆర్థిక లావాదేవీల కు సంబంధించి రికార్డులు, వివరాలు వాటి దగ్గరే ఉంటాయి. ఇక్కడ ప్రీఅప్రూవ్డ్ లోన్లు లభించే అవకాశం ఉంటుంది. లోన్ ప్రాసెస్ కూడా వేగంగా జరుగుతుంది. కొన్ని రుణదాతలు సంప్రదాయ క్రెడిట్ స్కోరు కాకుండా ఇతర పద్ధతుల్ని అనుసరిస్తుంటాయి. మీ డిజిటల్ బ్యాంకింగ్ హిస్టరీ కావొచ్చు లేదా మీరు యుటిలిటీ బిల్స్ పేమెంట్ చేయడం వంటివాటిని పరిశీలిస్తాయి. మీ క్రెడిట్ స్కోరుతో పని లేకుండా గ్యారంటర్ సాయంతో లోన్ పొందొచ్చు. మీరు గ్యారంటర్‌గా పెట్టుకున్న వ్యక్తి రుణ చరిత్ర బాగుంటే సరిపోతుంది. మీకు సరైన క్రెడిట్ స్కోరు లేకపోయినా.. స్థిర ఆదాయం ఉందని నిరూపించగలిగితే రుణ సంస్థలు లోన్లు ఆఫర్ చేస్తాయి. దీని కోసం బ్యాంక్ స్టేట్‌మెంట్లు, ఆదాయపు పన్ను రిటర్న్స్ వంటివి సమర్పించాలి. ప్రధానంగా మీరు ఆర్థిక



క్రమశిక్షణ కలిగి ఉన్నారా లేదా అనే విషయమే చూస్తాయి.

ఇబ్బందులివే.. క్రెడిట్ స్కోరు చెక్ చేయకుండా రుణ సంస్థలు లోన్లు ఇచ్చేముందు మీరు కొన్ని అంశాల్ని పరిశీలించాల్సి ఉంటుంది. ఇక్కడ వడ్డీ రేట్లు ఇతర వాటితో పోలిస్తే ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. క్రెడిట్ స్కోరు 750 కంటే మెరుగ్గా ఉంటే చాలా బ్యాంకుల్లో తక్కువ వడ్డీకే లోన్లు వస్తాయి. సిబిల్ స్కోరు లేని సమయంలో రుణ దాతలు.. టెన్యూర్ ఎక్కువ కాలం ఇవ్వవు. అంటే తక్కువ కాలంలో నెలవారీగా పెద్ద మొత్తంలో ఈఎంఐలు చెల్లించాల్సి వస్తుంది. ఇది ఆర్థికంగా ఇబ్బందుల్ని సృష్టించే అవకాశం ఉంటుంది. ప్రాసెసింగ్ ఫీజులు సహా ఇతర టర్మ్స్ అండ్ కండీషన్స్ పేరిట ఎక్కువ రుసుములు వసూలు చేసే రిస్క్ ఉంటుంది.

# 93 ఏళ్ల వయసులో ఐదో పెళ్లి చేసుకోనున్న బిలియనీర్..

93 ఏళ్ల వయసులో పెళ్లికి సిద్ధమై బిజినెస్‌మెన్, బిలియనీర్ అయిన రూపర్ట్ మర్డోక్ మరోసారి వార్తల్లోకి ఎక్కారు. ఇప్పటికే నలుగురిని పెళ్లి చేసుకుని వారితో విడాకులు తీసుకున్న రూపర్ట్ మర్డోక్ ఐదోసారి పెళ్లికి సిద్ధం అయ్యారు. ఇటీవలే తన ప్రియురాలు 67 ఏళ్ల ఎలీనా జుకోవాతో ఎంగేజ్‌మెంట్ చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది జూన్‌లో వీరిద్దరూ పెళ్లి చేసుకోనున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి.



ఫేమస్ ఆస్ట్రేలియన్–అమెరికన్ బిజినెస్‌మెన్, మీడియా టైకూన్, బిలియనీర్ రూపర్ట్ మర్డోక్ మరో పెళ్లికి సిద్ధం అయ్యారు. ఇప్పటికే 4 పెళ్లిళ్లు, 5 ఎంగేజ్‌మెంట్‌లు చేసుకున్న రూపర్ట్ మర్డోక్.. తాజాగా మరో ఎంగేజ్‌మెంట్ చేసుకున్నారు. ఇప్పటికే నలుగురు భార్యలకు విడాకులు ఇచ్చిన రూపర్ట్ మర్డోక్.. 93 ఏళ్ల వయసులో ఐదో వివాదం చేసుకునేందుకు రెడీ అయ్యారు. తన స్నేహితురాలు, 67 ఏళ్ల ఎలీనీ జుకోవాను మనువాడనున్నారు. వీరికి ఇటీవలె ఎంగేజ్‌మెంట్ కూడా జరిగినట్లు అమెరికా మీడియా వెల్లడించింది. దీంతో ఈ వివాహానికి సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో హల్‌చల్‌గా మారాయి. కాలిఫోర్నియాలోని తన ఎస్టేట్‌లో రూపర్ట్ మర్డోక్, ఎలీనీ జుకోవాను ఈ ఏడాది జూన్‌లో వివాహం చేసుకోనున్నట్లు ఆ మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది. ఇప్పటికే ఈ పెళ్లి వేడుకకు హాజరయ్యేవారికి ఆహ్వాన పత్రికలు కూడా పంపించినట్లు సమాచారం. రూపర్ట్ మర్డోక్‌కు ఇప్పటికే 4 పెళ్లిళ్లు, 5 ఎంగేజ్‌మెంట్లు అయ్యాయి. గత సంవత్సరం ఆన్ లెస్లీ స్మిత్‌తో రూపర్ట్ మర్డోక్‌కు ఎంగేజ్‌మెంట్ కాగా.. నెల రోజుల లోపే వారిద్దరూ విడిపోయారు. దీంతో వారికి పెళ్లి జరగలేదు. దీంతో ఈ ప్రస్తుతం ఆరో ఎంగేజ్‌మెంట్ కాగా.. జూన్‌లో ఐదో వివాహం జరగనుంది.

కొన్ని నెలల కిందట రూపర్ట్ మర్డోక్‌కు మాజీ భార్య విన్‌డీ డెంగ్ ఇచ్చిన ఓ పార్టీలో ఎలీనీ జుకోవా.. ఆయనకు పరిచయం అయ్యారు. అప్పటి నుంచి వీరిద్దరూ డేటింగ్‌లో ఉండగా.. తాజాగా ఎంగేజ్‌మెంట్ చేసుకున్నారు. త్వరలోనే పెళ్లి కూడా చేసుకోనున్నారు. రష్యాకు చెందిన ఎలీనీ జుకోవా.. అమెరికాకు వలస వచ్చి స్థిరపడ్డారు. ఎలీనీ జుకోవాకు గతంలో మాస్కో ఆయిల్ బిలియనీర్ అయిన అలెగ్జాండర్‌తో పెళ్లి చేసుకుంది. వీరిద్దరికీ పుట్టిన కుమార్తె దాషా.. రష్యన్ ఓలిగార్క్‌ను వివాహం చేసుకోగా.. వారు తర్వాత విడాకులు తీసుకున్నారు. ఇక రూపర్ట్ మర్డోక్ విషయానికి వస్తే.. ఆయన మొట్టమొదట ఆస్ట్రేలియాకు చెందిన పాట్రిషియా బుకర్ అనే మహిళను పెళ్లి చేసుకోగా.. 1960 ల్లో వారు విడాకులు తీసుకుని దూరం అయ్యారు. ఆ తర్వాత జర్నలిస్ట్ అన్నా మరియా మన్‌ను పెళ్లి చేసుకుని విడిపోయారు. అనంతరం చైనా వ్యాపారవేత్త విన్‌డీ డెంగ్‌ను వివాహం చేసుకున్న రూపర్ట్ మర్డోక్ ఆమెకు కూడా విడాకులు ఇచ్చారు. ఆ తర్వాత అమెరికా మోడల్ జెర్రీ హాల్‌ను పెళ్లి చేసుకున్నా.. చివరికి ఆమెతో కూడా విడిపోయారు. ఇక తన రెండో భార్య జర్నలిస్ట్ అన్నా మరియా మన్ నుంచి విడిపోయిన సమయంలో రూపర్ట్ మర్డోక్ చెల్లించిన భరణం.. అత్యంత ఖరీదైన భరణాల్లో ఒకటిగా నిలిచింది. అప్పుడు 1.7 బిలియన్ డాలర్ల ఆస్తిని భరణంగా రాసి ఇచ్చినట్లు సమాచారం. 1950 ల్లో మీడియా కెరీర్‌ను ఆరంభించిన రూపర్ట్ మర్డోక్.. న్యూస్ ఆఫ్ ది వరల్డ్, ది సన్ న్యూస్ పేపర్లను ప్రారంభించారు. ఆ తర్వాత అమెరికాలో స్థిరపడి న్యూయార్క్ పోస్ట్, వాల్ స్ట్రీట్ జర్నల్ వంటి పబ్లికేషన్ సంస్థలను కొనుగోలు చేశారు. 1996 లో ఫాక్స్ న్యూస్‌ను ప్రారంభించిన రూపర్ట్ మర్డోక్.. 2013 లో న్యూస్‌కార్ప్ సంస్థను స్థాపించారు. ఇక తన కెరీర్‌లో అనేక వివాదాలు ఎదుర్కొన్న మర్డోక్.. 2011లో ఫోన్ హ్యాకింగ్ కుంభకోణం కారణంగా న్యూస్ ఆఫ్ ది వరల్డ్ పత్రికను మూసివేశారు. ఇక 2023 సెప్టెంబరులో తన వ్యాపారాలు మొత్తాన్ని కుమారులకు అప్పగించిన రూపర్ట్ మర్డోక్.. ప్రస్తుతం ఆయా సంస్థలకు గౌరవ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు.

**ఎలీనీ జుకోవాకు గతంలో మాస్కో ఆయిల్ బిలియనీర్ అయిన అలెగ్జాండర్‌తో పెళ్లి చేసుకుంది. వీరిద్దరికీ పుట్టిన కుమార్తె దాషా.. రష్యన్ ఓలిగార్క్‌ను వివాహం చేసుకోగా.. వారు తర్వాత విడాకులు తీసుకున్నారు. ఇక రూపర్ట్ మర్డోక్ విషయానికి వస్తే.. ఆయన మొట్టమొదట ఆస్ట్రేలియాకు చెందిన పాట్రిషియా బుకర్ అనే మహిళను పెళ్లి చేసుకోగా.. 1960 ల్లో వారు విడాకులు తీసుకుని దూరం అయ్యారు.**

# భారత్ అంటే అదే భయం, అదే అక్కసు.. 'జీ4 మోడల్' సాక్షిగా బుద్ధి బయటపెట్టిన పాకిస్థాన్

ఈ ప్రపంచంలో భారత్ ఎదుగుదలను జీర్ణించుకోని దేశాల జాబితా తీస్తే పాకిస్థాన్ ముందు ఉంటుంది. ఆ తర్వాతి స్థానం చైనాది అనుకోండి.. అది వేరే విషయం. ఐక్యరాజ్య సమితి సాక్షిగా.. భారత్ వ్యతిరేకతను పాకిస్థాన్ మరోసారి బయటపెట్టుకుంది. భద్రతా మండలిలో సంస్కరణలు చేపట్టాలని భారత్ సహా మిగతా దేశాలు డిమాండ్ చేస్తుండగా.. మన దేశానికి ఎక్కడ శాశ్వత సభ్యత్వం దక్కుతుందోనని పాకిస్థాన్ తెగ గింజుకుంటోంది. ఐరాసలో పాక్ రాయబారి స్పందనే దీనికి నిదర్శనం. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో సంస్కరణలు చేపట్టాలని భారత్‌తోపాటు మిగతా దేశాలు ఎప్పటి నుంచో కోరుతున్న సంగతి తెలిసిందే కదా. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఐక్యరాజ్య సమితి ఏర్పాటు కాగా.. నాటి పరిస్థితులకు అనుగుణంగా భద్రతా మండలిలో ఐదు దేశాలకు శాశత్వ సభ్యత్వం కల్పించగా.. మరో పది దేశాలకు తాత్కాలిక సభ్యత్వం ఉంది. అయితే ఈ 80 ఏళ్లలో ప్రపంచం ఎంతగానో మార్పులొచ్చాయి. కొత్త ఆర్థిక శక్తులు పుట్టుకొచ్చాయి. దీంతో భద్రతా మండలిలో మార్పులు చేయాలని చాలా ఏళ్లుగా ప్రపంచ దేశాలు డిమాండ్ చేస్తున్నాయి. భద్రతా మండలిలోని ఐదు శాశ్వత సభ్యదేశాలైన అమెరికా, రష్యా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, చైనాలకు మాత్రమే వీటో అధికారం ఉంది. ఈ ఐదు దేశాల్లో ఏ ఒక్క దేశమైనా సరే తనకున్న 'వీటో' అధికారంతో కీలక తీర్మానాలకు అడ్డు తగలొచ్చు. భద్రతా మండలిని విస్తరిస్తే.. ప్రపంచంలోకెల్లా అత్యధిక జనాభా ఉన్న, ప్రపంచంలోని ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్‌కు కచ్చితంగా అందులో చోటు కల్పించాలి. ఇది ఇష్టం లేని చైనా ఏవేవో సాకులు చెబుతోంది. భారత్‌తోపాటు జపాన్, బ్రెజిల్, జర్మనీ దేశాలు జీ4 కూటమిగా ఏర్పాటై.. భద్రతా మండలిలో సంస్కరణల పట్ల స్వరం వినిపిస్తున్నాయి. ఈ నాలుగు దేశాల తరఫున తరఫున ఐక్యరాజ్య సమితిలోని భారత రాయబారి రుచిరా కాంబోజ్ 'జీ–4 మోడల్' గురించి మిగతా సభ్య దేశాలకు వివరించారు. భద్రతా మండలి సంస్కరణపై ప్రభుత్వాల మధ్య చర్చ (ఇంటర్‌గవర్నమెంటల్ నెగోషియేషన్స్ ఆన్ సెక్యూరిటీ కౌన్సిల్ రీఫార్మ్స్ – ఐజీఎన్)ల్లో పాల్గొన్న సందర్భంగా రుచిరా జీ–4 మోడల్



గురించి ప్రసంగించారు.

1945 నాటి భౌగోళిక, రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా భద్రతా మండలి ఏర్పాటైందని.. అప్పటితో పోలిస్తే ప్రపంచంలో ఎన్నో మార్పులొచ్చాయని భారత్ స్పష్టం చేసింది. దీంతో భద్రతా మండలిని విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపింది. ప్రస్తుతం భద్రతా మండలిలో 15 దేశాలకు సభ్యత్వం ఉండగా.. దీన్ని 25–26కు పెంచాలని సూచించింది. కొత్తగా ఆరు దేశాలకు శాశ్వత సభ్యత్వం కల్పించాలని.. ప్రస్తుతమున్న పది దేశాలకు అదనంగా మరో 4 లేదా 5 దేశాలకు తాత్కాలిక సభ్యత్వం కల్పించాలని భారత్ డిమాండ్ చేసింది. ఆఫ్రికా, ఆసియా నుంచి రెండు దేశాలు చొప్పున, లాటిన్ అమెరికా అండ్ కరేబియన్ దేశాల నుంచి ఒక దేశానికి, పశ్చిమ యూరప్ ఇతర ప్రాంతాల నుంచి మరో దేశానికి శాశ్వత సభ్యత్వం కల్పించాలని భారత్ ప్రతిపాదించింది. అయితే ఏ దేశానికి శాశ్వత సభ్యత్వం కల్పించాలనే విషయాన్ని మాత్రం జీ4 మోడల్ చెప్పడం లేదని భారత రాయబారి రుచిరా తెలిపారు. కొత్తగా శాశ్వత సభ్యత్వం పొందే దేశాలకు ఇప్పటి శాశ్వత సభ్యదేశాల్లాగే అన్ని హక్కులు, బాధ్యతలు ఉంటాయని.. అయితే వీటో విషయంలో సమీక్షించి ఓ నిర్ణయం తీసుకునే వరకు కొత్తగా సభ్యత్వం పొందే దేశాలు వీటోను ఉపయోగించవని జీ–4 మోడల్ పేర్కొంది. అంతే కాదు చైనా తనకున్న వీటో అధికారంతో సంస్కరణలకు అడ్డు తగిలే అవకాశం ఉండటంతో.. మండలి సంస్కరణల విషయంలో వీటో చేయడానికి అనుమతించొద్దని కూడా సూచించింది. వచ్చే ఏడాది ఐరాస 80వ వార్షికోత్సవం ఉన్న నేపథ్యంలో భద్రతా మండలిలో సంస్కరణలు చేపట్టడానికి ఇదే మంచి సమయమని.. ప్రపంచ దేశఆలు, భావితరాలు ఇంకెంతో కాలం ఎదురు చూడలేవని కాంబోజ్ స్పష్టం చేశారు. చారిత్రకంగా జరిగిన అన్యాయాలు మరింత పెరుగుతున్న నేపథ్యంలో.. వాటిని సరిచేయా ల్సిన అవసరం ఉందన్నారు. భారత్ ప్రతిపాదించిన జీ–4 మోడల్‌ను ఫ్రాన్స్ స్వాగతించగా.. అమెరికా సైతం సుముఖత వ్యక్తం చేసింది. భారత్ జీ–4 మోడల్‌ను ప్రజెంట్ చేయగానే.. పాకిస్థాన్ దాన్ని వ్యతిరేకించింది. భారత్‌కు శాశ్వత సభ్యత్వం దక్కడం ఏమాత్రం ఇష్టం లేని పాకిస్థాన్ మరోసారి తన బుద్ధిని బయటపెట్టుకుంది. జీ–4 మోడల్ అప్రజాస్వామికమని, దానికి జవాబుదారీతనం లేనిదని, అసమానతలను పెంచేలా ఉందని దాని వల్ల నష్టం తప్పితే లాభం లేదని ఐరాసలోని పాకిస్థాన్ రాయబారి మునీర్ అక్రమ్ ఆరోపించారు. భద్రతా మండలిలో మార్పులకు తాము వ్యతిరేకమని పాకిస్థాన్ తెలిపింది. భద్రతా మండలిలో మార్పులు చేయాలంటున్న జీ–4 దేశాల ప్రతిపాదన వెనుక ఆంతర్యం ఏంటని మునీర్ ప్రశ్నించారు. జీ–4 మోడల్ ప్రపంచాన్ని వ్యతిరేక దిశలో నడిపిస్తుందని.. కొత్తగా ఆరు దేశాలకు శాశ్వత సభ్యత్వం కల్పించి.. 5 దేశాలకు మాత్రమే తాత్కాలిక సభ్యత్వం కల్పిస్తే.. శాశ్వత, తాత్కాలిక సభ్య దేశాల మధ్య నిష్పత్తి సగానికి తగ్గుతుందని.. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం పొందలేని మిగతా 182 దేశాలకు ప్రాతినిధ్యం వహించే అవకాశాలు తగ్గుతాయని పాకిస్థాన్ రాయబారి చెప్పారు. ఇప్పుడున్న తాత్కాలిక సభ్య దేశాల సంఖ్యను పది నుంచి 15–16కి పెంచితే ప్రపంచ దేశాల ప్రాతినిధ్యం ఎలా తగ్గుతుందో ఆ పాకిస్థాన్ రాయబారికే తెలియాలి. పాకిస్థాన్ ఉద్దేశం మంచిదే అయితే.. తాత్కాలిక సభ్య దేశాల సంఖ్యను ఇంకా పెంచాలనే సూచన చేయాలని తప్పితే.. జీ–4 మోడల్‌నే తప్పుబట్టడం అనేది.. భారత్ పట్ల ఆ దేశానికి ఉన్న భయాన్ని బయటపెట్టేలా ఉంది తప్పితే మరొకటి కాదు.


# టూత్‌పేస్ట్‌తో పళ్లేకాదు.. ఇవి కూడా మెరిపించేయండి..!




మన పళ్లను తళతళ మెరిపించడమే కాదు.. ఇంకా చాలా పనులే చేస్తుంది. టూత్‌పేస్ట్ ఇంకా ఎన్ని రకాలుగా వాడుకోవచ్చు.. ఏమి శుభ్రం చేయడానికి ఉపయోగ పడుతుందో ఈ స్టోరీలో చూద్దాం. కొన్నిసార్లు అనుకోకుండా కాఫీ కప్పు చేయి జారి.. నేలపై పడితే ఈజీగానే శుభ్రం చేసుకోవచ్చు. కానీ, అవి గోడ మీద పడితేనే.. ఆ మరకలను తొలగించడం చాలా కష్టం. ఈ మరకలను తొలగించడానికి టూత్‌పేస్ట్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. గోడపై టూత్‌పేస్ట్ మరకలను తొలగించడానికి.. టూత్‌పేస్ట్‌ను మరకలపై అప్లై చేసి రుద్దండి. అలా కొన్ని నిమిషాలు వదిలేసి.. ఆ తర్వాత తడి క్లాత్‌తో తుడవండి. ఇలా చేస్తే మరకలు మాయం అవుతాయి. వెండి సామన్లు క్లీన్ చేయడానికి చాలా కష్టపడుతుంటారు. టూత్‌పేస్ట్‌తో వెండి సామాన్లను తళతళ మెరిపించవచ్చు. టూత్‌పేస్ట్‌ను వెండి సామాన్లకు అప్లై చేసి.. ఆ తర్వాత తడి చేసుకుంటూ బ్రష్‌తో రుద్దండి. ఆ తర్వాత నీళ్లతో శుభ్రం చేయండి. ఇలా చేస్తే.. వెండి సామాన్లు నలుపు పోయి.. మంచిగా మెరుస్తాయి.

తెల్ల షూస్ త్వరగా మాసిపోతాయ్. వీటిని పూర్వస్థితికి తీసుకురావడం కాస్త కష్టమనే చెప్పాలి. మీ వైట్ షూస్ తిరిగి మెరవాలంటే.. టూత్ పేస్ట్ సహాయపడుతుంది. చెంచా చొప్పున వైట్ టూత్‌పేస్ట్, బేకింగ్ సోడా తీసుకొని, కొద్దిగా నీటిని కలిపి మరకలు ఉన్న చోట రాయండి. నీటితో తడి చేసుకుంటూ బ్రష్‌తో రుద్ది, ఆపై తడి వస్త్రంతో తుడిస్తే కొత్తవాటిలా మెరుస్తాయి. ఫోన్ ట్రాన్స్‌పరెంట్ కవర్లు.. కొన్ని రోజుల తర్వాత పసుపు రంగులోకి మారతాయి. వాటిని తిరిగి మెరిపించడానికి.. టూత్‌పేస్ట్ సహాయపడతాయి. మీ ఫోన్ కవర్ మీద.. దాని మీద కొన్ని నీళ్లను చిలకరించి, తెల్లని పేస్టుతో రుద్ది కాసేపు అలా వదిలేయండి. తర్వాత నీటితో శుభ్రం చేస్తే కొత్తదానిలా కనిపిస్తుంది.

# ఈ 3 పనులు చేసేవారికి త్వరగా ముసలితనం వస్తుందట..







ఎన్ని ఏళ్ళొచ్చినా యంగ్‌గా కనిపించాలని ప్రతి ఒక్కరికీ ఉంటుంది. కానీ, తెలిసీతెలియక చేసే కొన్ని తప్పుల వల్ల త్వరగా ముసలివారైపోతారట.. అవేంటో తెలుసుకోండి. ఈ 3 పనులు చేసేవారికి త్వరగా ముసలితనం వస్తుందట..వయసు పెరుగుతుందంటే ఎవరికైనా అందంగా కనిపించే విషయంలో కాస్తా భయమే ఉంటుంది. అందుకే ఎప్పుడు కూడా చిన్నవారిగానే కనిపించేందుకు యంగ్ లుక్‌ని ఇచ్చే క్రీమ్స్, ప్రోడక్ట్స్ వాడడం, మంచి డైట్, ఎక్సర్‌సైజ్ చేయడం వంటి ఫాలో అవుతారు. తమని తాము చిన్నవారిలా చూసుకునేందుకు ఆరాటపడతారు. కొన్ని తప్పులు చేయకుండా ఉండాలి. అవేంటో తెలుసుకోండి.



ఎక్కువగా పని.. సామర్థ్యానికి మించిన పని చేయడం వల్ల త్వరగా వృద్ధాప్య ఛాయలు కనిపించేలా చేస్తాయని చెబుతున్నారు నిపుణులు. ఏ పని అయినా పట్టుదలతో పాటు క్రియేటివిటీగా చేస్తే త్వరగా పనులు పూర్తవ్వడమే కాకుండా శ్రమ తగ్గుతుంది. కాబట్టి, స్మార్ట్‌గా ఆలోచించి అలా పనిచేయడం చాలా ముఖ్యం. అతిగా తినడం.. మనం ఆరోగ్యంగా ఉండడానికి ఆహారం ఎంత ముఖ్యమో, అందంగా కనిపించడంలోనూ డైట్ అంతే కీ రోల్ పోషిస్తుంది. ఆహారం ఎంత తినాలో తెలిసి ఉండడం చాలా ముఖ్యం.



ఫుడ్ ఎక్కువగా తిన్నా, తక్కువగా తిన్నా అంత మంచిది కాదు. ముఖ్యంగా ఎక్కువగా తిన్నామంటే బరువు పెరిగి త్వరగా ముసలి వారిలా కనిపిస్తారని చెబుతున్నారు నిపుణులు.

నిద్ర.. ఇది కూడా త్వరగా ముసలివారిలా కనిపించేలా చేస్తుంది. ఎక్కువగా నిద్ర పోయినా, అసలే నిద్రలేకపోవ డం వల్ల అకాల వృద్ధాప్యం వస్తుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే నిద్రసరిగ్గా ఉండేలా చూసుకోండి.

చివరిగా.. వృద్ధాప్యం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో వస్తుంది. దానికి కంగారు పడాల్సిన అవసరం లేదు. కానీ, మనసులో ముసలితనం వచ్చినట్టుగా ఫీల్ అయితే వయసులో కూడా ముసలివారిలానే ఫీల్ అవుతారు. కాబట్టి, థింక్ యంగ్.. స్టే యంగ్..

# గ్యాస్, ఎసిడిటీ సమస్యలు రావు..!







ఈ రోజుల్లో పని ఒత్తిడిని తట్టుకోవాలంటే.. ఏడాదికి ఒకసారైనా టూర్లకు వెళ్లాల్సి ఒదే. తెలియని ప్రదేశాలకు వెళ్తే.. మనలో తెలియని ఉత్సాహం నిండుతుంది. ఈ రోజుల్లో చాలామంది గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలతో ఇబ్బంది పడుతు న్నారు. ఇలాంటి వారు టూర్స్‌కు వెళ్లినప్పుడు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారు. జీర్ణ సమస్యల వల్ల.. టూర్ కూడా సరిగ్గా ఎంజాయ్ చేయలేరు. విహారయాత్రకు వెళ్లేవారు.. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈ సమస్యలు ఉండవని నిపుణులు అంటున్నారు. బ్రేక్‌ఫాస్ట్ తక్కువ గా తినండి..కొంతమంది బ్రేక్‌ఫాస్ట్ హెవీ గా తింటూ ఉంటారు. టూర్లకు వెళ్లినప్పు డు హెవీగా తింటే.. రోజంగా హెవీగా, ఇబ్బందిగా అనిపిస్తుంది. దీంతో, ఏ పనీ సరిగ్గా చేయలేరు. బ్రేక్‌ఫాస్ట్ తక్కువగా తిన్నా.. త్వరగా నీరసం వచ్చేస్తుంది. మీరు టూర్‌లో ఉన్నప్పుడు మీ బ్రేక్‌ఫాస్ట్‌లో నట్స్, డ్రై ఫ్రూట్స్ వంటి బలవర్ధకమైన ఆహారం చేర్చుకోండి. ఇలా చేస్తే.. రోజంతా యాక్టివ్‌గా ఉంటారు.

ఫ్రెష్ ఫుడ్ తినొచ్చు.. కొంతమంది టూర్లకు వెళ్లినప్పుడు.. లోకల్ ఫుడ్ తినడానికి జంకుతారు. అవి పడకపోతే.. హెల్త్ పాడవుతుందని అనుకుంటూ ఉంటారు. అయితే తాజాగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదంటున్నారు నిపుణులు. ఒకేసారిగా కాకుండా.. మితంగా ఎక్కువసార్లు తింటే మంచిది.

ఇంటి నుంచి తీసుకెళ్లండి.. కొంతమందికి బయట ఫుడ్ పడదు. కాబట్టి, ఇంటి నుంచే కొన్ని రకాల పదార్థాలను తీసుకెళ్లడం మంచిదంటున్నారు నిపుణులు. ఒకవేళ బయట ఫుడ్ తిన్నా.. ఒకేసారి ఎక్కువగా కాకుండా తక్కువ మొత్తంలో ఎక్కువసార్లు తింటే ఎలాంటి సమస్యా ఉండదు. కొంతమంది అజీర్తి సమస్యలతో టూర్ ఎంజాయ్ చేయలేరు. ఇలాంటి వారు వారి డైట్‌లో పెరుగు తప్పకుండా తీసుకోవాలి. అలాగే శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం కోసం క్రమం తప్పకుండా నీళ్లు తాగుతుండాలి.

# కాలి గోర్ల చివర్లలో నొప్పి, వాపుగా ఉందా..







చాలా మందికి కాలి బొటనవేళ్లల్లో నొప్పిగా ఉంటుంది. చివర్లకి వాపు వచ్చి నొప్పిగా అనిపిస్తుంది. దీనికి గోళ్ళ ఫంగస్ కారణం. మరి దీనికి ఎలాంటి టిప్స్ పాటించాలో ఇప్పుడు చూద్దాం. నెయిల్ ఫంగస్. గోర్లలో ఫంగస్ కారణంగా చాలా సార్లు సమస్య వస్తుంది. దీంతో వేళ్ళలో నొప్పి ప్రారంభమవుతుంది. అది అలానే కొనసాగితే గోర్ల ఆకృతి, రంగు కూడా మారుతుంది. దీనికి చక్కని ఇంటి చిట్కాలు ఉన్నాయి. వీటిని ఫాలో అయితే సమస్య చాలా త్వరగా తగ్గిపోతుంది. కారణాలు.. గోర్ల నొప్పి, పుండ్లు కావడానికి కొన్నిసార్లు సరిగా క్లీన్ చేయకపోవడం, ఇన్ గ్రోన్ టో నెయిల్స్ కారణంగా సమస్య వస్తుంది. చాలా మంది ఈ సమస్యతో బాధపడుతుంటారు. దీని వల్ల నొప్పి ఇబ్బందిగా ఉంటుంది. ఈ సమస్యని ఇంట్లోనే తగ్గించుకోవచ్చు. అవేంటో తెలుసుకోండి.

యాపిల్ సైడర్ వెనిగర్.. ఇందులో ఎక్కువగా యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. కాస్తా నీటిలో యాపిల్ సైడర్ వెనిగర్ వేసి అందులో పాదాలని ఉంచండి. ఎసిటిక్ యాసిడ్ అనే సమ్మేళనం ఏండే ఈ వెనిగర్ మీ యాసిడ్ ఇన్ఫెక్షన్ వ్యాప్తిని తగ్గించడంలో హెల్ప్ అవుతుంది. దీని వాసనని తట్టుకోలేని వారు ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్ కలపొచ్చు.

బ్లాక్ టీ.. గోళ్ళ ఫంగస్ సమస్యని దూరం చేసేందుకు బ్లాక్ టీ కూడా టానిక్‌లా పని చేస్తుంది. ఇది గోళ్ళ ఫంగస్, ఇన్ఫెక్షన్ పెరుగుదలని తగ్గించడంలో హెల్ప్ చేస్తుంది. దీని కోసం మీరు డీకాషన్ తయారు చేసి అది గోరువెచ్చగా అయ్యాక కాళ్ళని అందులో నానబెట్టండి.

వెల్లుల్లి.. వెల్లుల్లి శక్తివంతమైన యాంటీ మైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉంటుంది.






ఇందులో అలిసిన్ అనే యాంటీ ఫంగల్ ఏజెంట్ ఉంది. దీనిని నేరుగా దంచి పెట్టడం లేదా రసం రాయండి. అరగంట అలానే ఉంచి తర్వాత క్లీన్ చేయండి.

బేకింగ్ సోడా.. బేకింగ్ సోడా ఫంగస్‌కి కారణమయ్యే తేమని గ్రహించగలదు. బేకింగ్ సోడాను కొద్దిగా నీటితో కలిపి పేస్టులా చేయండి. దీనిని ఇన్‌గ్రోన్ గోర్ల చుట్టూ రాయండి. 15 నుండి 20 నిమిషాల పాటు ఉంచి తర్వాత గోరువెచ్చని నీటితతో క్లీన్ చేయండి.


నిమ్మరసం.. అనేక రకాల ఆరోగ్య సమస్యలకి పరిష్కారమని చెప్పొచ్చు. ఇన్ఫెక్షన్లని దూరం చేయడానికి నిమ్మరసం బాగా పనిచేస్తుంది. నిమ్మరసాన్ని రాయడం వల్ల సమస్య చాలా వరకూ తగ్గుతుంది.

# యాంటీ ఆక్సిడెంట్ రిచ్ డైట్..









రోజంతా అలసటగా అనిపిస్తుందా..? ఎలాంటి కారణంగా లేకుండాకండరాలు, కీళ్ల నొప్పులతో బాధపడుతున్నారా..? మీ చర్మం నిర్జీవంగా మారిందా..? నీరసంగా, నిస్సత్తువగా ఉంటుందా..? మీ సమాధానం అవునూ అయితే.. మీ ఆహారంలో యాంటీఆక్సిడెంట్లను ఎక్కువగా తీసుకోవాలి. యాంటీఆక్సిడెంట్లు.. మీ శరీర కణాలను ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి రక్షించడానికి సహాయపడతాయి. మనం రోజూ తీసుకునే ఆహారం ద్వారా ఉత్పత్తి అయ్యే టాక్సిన్స్, ఆక్సిడెంట్లను బయటకు పంపడంలో యాంటీఆక్సిడెంట్లు కీలక పాత్ర పోషిస్తాయి. మన శరీరంలో వ్యర్థాలు ఎక్కువగా పేరుకుంటే.. ఇమ్యూనిటీ వీక్ అవుతుంది, ఆరోగ్యం క్షీణిస్తుంది. అందుకే, మన డైట్‌లో యాంటీఆక్సిడెంట్ రిచ్ ఆహారం తీసుకోవాలని నిపుణులు అంటున్నారు. యాంటీఆక్సిడెంట్ వల్ల టాక్సిన్స్‌ను తొలగిస్తుంది.. హార్వర్డ్ మెడికల్ స్కూల్ ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం శరీరంలో పేరుకున్న టాక్సిన్స్‌ను తొలగిస్తుంది. యాంటీఆక్సిడెంట్లు తమ స్వంత ఎలక్ట్రాన్‌లను దానం చేసి.. ఫ్రీ రాడికల్స్‌ను న్యూట్రల్ చేస్తుంది. ఈ ప్రక్రియ మీ శరీర కణాలలోని.. ఇతర అణువులకు హాని కలిగించే.. ఆక్సిడెంట్ల గొలుసు ప్రతిచర్యను విచ్ఛిన్నం చేస్తుంది.

శక్తిని మెరుగుపరుస్తుంది.. ఇది శరీరాన్ని డిటాక్స్ చేసి.. శరీర సామర్థ్యాన్ని పెంచుతుంది. ఇది మీ శరీరానికి శక్తిని అందిస్తుంది. జర్నల్ ఆఫ్ క్లినికల్ బయోకెమిస్ట్రీ న్యూట్రిషన్‌లో ప్రచురించిన పరిశోధన ప్రకారం, యాంటీఆక్సిడెంట్-రిచ్ ఫుడ్స్ తీసుకోవడం వల్ల "ఏరోబిక్ గ్లూకోజ్ మెటబాలిజం" ద్వారా శక్తి ఉత్పత్తిని పెంచవచ్చు.

గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.. యాంటీఆక్సిడెంట్లు.. శరీర కణాలను నాశం చేసే ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తుంది, ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గిస్తుంది. ఇది ధమనుల ద్వారా రక్తం, ఆక్సిజన్ ప్రవాహాన్ని మెరుగుపరుస్తుందని, గుండె సంబంధిత సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుందని.. అధ్యయనాలు చెబుతున్నాయి.

చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి.. యాంటీఆక్సిడెంట్లు.. చర్మాన్ని సూర్యరశ్మి నుంచి రక్షిస్తాయి. మీ కణాలలో రక్త ప్రసరణను పెంచుతాయి, చర్మ తేమను నిర్వహిస్తాయి. యాంటీఆక్సిడెంట్లు.. వృద్ధాప్య ఛాయలు తర్వగా రాకుండా అడ్డుకుంటాయి.

కంటి చూపును రక్షిస్తాయి.. పీర్ - రివ్యూడ్ జర్నల్ ప్రకారం ఆకుపచ్చ కూరగాయలలో ఉండే.. లుటిన్, జియాక్సింతిన్ వంటి పోషకాలు యాంటీఆక్సిడెంట్‌లుగా పనిచేస్తాయి. ఇవి కంటి సంబంధిత సమస్యల ముప్పును తగ్గిస్తాయని నిపుణులు అంటున్నారు. విటమిన్ సి, ఇ కూడా యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఇవి కంటి సమస్యలను నివారిస్తాయి.

ఈ ఫుడ్స్‌లో ఉంటాయి.. యాంటీ ఆక్సిడెంట్లు ఆహారం ద్వారానే వస్తాయి. ఆకు కూరలు, కాయగూరలు, పండ్లలోనే ఇవి లభిస్తాయి. యాంటీఆక్సిడెంట్లు.. ఎక్కువగా క్యారెట్, క్యాబేజీ, టమాట, ఉల్లి, దుంపలు, బీన్స్, చిక్కుళ్లు, యాపిల్, దానిమ్మ, ద్రాక్ష, బొప్పాయి, గ్రీన్ టీ, ఆలీవ్ ఆయిల్, తెనే లాంటి వంటి ఆహార పదార్థాల్లో ఎక్కువగా కనిపిస్తాయ్.

# బొప్పాయి జ్యూస్ తాగితే ఈ లాభాలన్నీ పక్కా..









బొప్పాయి పండు ఆరోగ్యానికి హెల్ప్ చేస్తుంది. దీనిని తాగడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి. అవేంటో తెలుసుకోండి. రోజూ బొప్పాయి జ్యూస్ తాగితే ఈ లాభాలన్నీ పొందడం పక్కా.

పిల్లల నుంచి పెద్దల వరకూ ఇష్టపడే పండ్లలో బొప్పాయి పండు ఒకటి. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ బొప్పాయి రసాన్ని 30 నుండి 50మిల్లీ లీటర్ల వరకూ రోజూ తీసుకుంటే కొన్ని లాభాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు నిపుణులు.

హెల్త్ బెనిఫిట్స్.. బొప్పాయి పండులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల ఆకలి కంట్రోల్ అవుతుంది. దీంతో బరువు తగ్గుతుంది. దీంతో పాటు జీవక్రియని మెరుగ్గా చేస్తుంది. ఇది ముఖ్యంగా పిల్లల్లో కడుపులోని పురుగులని చంపుతుంది. దీంతో పాటు చాలా లాభాలు ఉన్నాయి.

పీరియడ్ పెయిన్స్.. బొప్పాయిలో గర్భాశయంలోని వ్యర్థాలు, ట్యాక్సిన్స్‌ని బయటకు పంపే శక్తి ఉంది. ఇది రుతుస్రావం సమయంలో వ్యర్థాలను బయటకు పంపుతుంది. కడుపు నొప్పిని తగ్గిస్తుంది. గర్భం దాల్చాలనుకునే మహిళలు దీనికి దూరంగా ఉంటే చాలా మంచిది. దీనిని రోజుకి 30 మిల్లీగ్రాముల వరకూ తీసుకోవచ్చు. ఇందులో హార్మోన్ల అసమతుల్యతని కూడా హెల్ప్ చేస్తుంది.

బొప్పాయిలో విటమిన్ ఎతో పాటు యాంటీ ఆక్సిడెంట్స్, ఫ్లేవనాయిడ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి క్యాన్సర్ నిరోధక గుణాలు ఉన్నాయి. కాబట్టి, జ్యూస్‌ని తక్కువగా మోతాదులో ఉంటాయి. ముఖ్యంగా పురుషుల్లో ప్రొస్టేట్ క్యాన్సర్, మహిళల్లో రొమ్ము క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

శరీర బరువు తగ్గడం.. పండ్లు బరువు తగ్గించేందుకు బొప్పాయి పండు హెల్ప్ చేస్తుంది. ఇందులోని ఫైబర్ ఎక్కువగా ఉండడం చాలా మంచిది. దీని వల్ల జీర్ణ సమస్యలు, మలబద్ధకం దూరమవుతుంది. ఇందులో విటమిన్ ఎ సహా పోషకాలు ఉంటాయి. దీంతో జీర్ణక్రియ పెరిగి చెడు కొలెస్ట్రాల్ కొవ్వుని తగ్గిస్తుంది. రోజూ ఉదయాన్నే బొప్పాయి తీసుకుంటే బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తుంది. చర్మ కాంతి చర్మాన్ని అందంగా మార్చడంలోనూ ఈ పండ్లు చాలా కీ రోల్ పోషిస్తాయి. ఇందులో విటమిన్ ఎ, పొటాషియలు ఉన్నాయి. ఇవి చర్మ సమస్యల్ని దూరం చేసి చర్మాన్ని హైడ్రేట్ చేస్తాయి. ఇది చర్మంలో మృతకణా లను దూరం చేసి ముఖానికి రక్త ప్రసరణ పెంచి డార్క్ కాంప్లెక్షన్ ని తగ్గించి మంచి రంగు వస్తుంది.

ఇమ్యూనిటీ.. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఇమ్యూనిటీని పెంచుతాయి. దీంతో చాలా వరకూ సీజనల్ సమస్యలు, జ్వరం, జలుబు వంటి సమస్యల్ని దూరం చేస్తుంది.



# నెట్టింట హాట్ టాపిక్

**పెళ్లికోసం ఉదయ్‌పూర్‌కు విజయ్**

టాలీవుడ్ క్రేజీ జంట విజయ్ దేవరకొండ- రష్మిక మందన్నా పేర్లు గత కొద్ది రోజులుగా నెట్టింట హాట్ టాపిక్‌గా మారుతున్నాయి. వీరిద్దరి మధ్య సమ్‌థింగ్ సమ్‌థింగ్ నడుస్తుందని ప్రచారం జరుగుతున్న వేళ ఎట్టకేలకు వధూవరులుగా పెళ్లిపీటలు ఎక్కబోతున్నారు. ప్రేమ, పెళ్లిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇచ్చిన తరువాత పెళ్లి వేడుకల సందడి మొదలైంది. ఈ నెల 26న వివాహం జరగనుండగా, వేడుక కోసం ఈ జంట రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌కు బయల్దేరింది. ఎయిర్‌పోర్ట్‌లో కనిపించిన వీరి వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. విజయ్ వెంట ఆయన సోదరుడు ఆనంద్ దేవరకొండ ఉన్నారు. ఇప్పటికే ఉదయపూర్ ప్యాలెస్‌లో ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ వివాహం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు సమాచారం. గత కొంతకాలంగా వీరి ప్రేమ, పెళ్లిపై వార్తలు జోరందుకున్నాయి. సోషల్ మీడియాలో ఒకే పోస్ట్‌తో పెళ్లి విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. అభిమానులు ప్రేమగా పిలిచే 'విరోష్' పేరునే తమ వివాహానికి శీర్షికగా పెట్టామని పేర్కొన్నారు. మీరు ప్రేమగా పెట్టిన పేరు 'విరోష్'. మీ అందరి ఆశీర్వాదాలతో జంటగా మీ ముందుకు వస్తున్నాం. 'ది వెడ్డింగ్ ఆఫ్ విరోష్'' అంటూ ఎమోషనల్‌గా రాసుకొచ్చారు. ఉదయపూర్‌లో పెళ్లి అనంతరం మార్చి 4న హైదరాబాద్‌లో రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నారు. నగరంలోని ఓ లగ్జరీ హోటల్‌లో వేడుకకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. టాలీవుడ్ టాప్ సెలబ్రిటీలు, పలువురు రాజకీయ ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారని సమాచారం. లఅభిమానులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ కలల కపుల్ పెళ్లి వేడుక సోషల్ మీడియాలో మరింత సందడి చేయనుంది.



# అల్లువారింట పెళ్లి సందడి

పవన్, నాగబాబు దంపతులకు ఆహ్వానంఅల్లు వారింట పెళ్లి పనులు ఫుల్ జోష్‌లో జరుగుతున్నాయి. ఒకవైపు పసుపు దంచే కార్యక్రమాలు.. మరోవైపు బ్యాచిలర్ పార్టీలతో కొన్ని రోజుల నుంచి శిరీష్-నయనికల ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఎమ్మెల్సీ నాగబాబును పెళ్లికి ఆహ్వానించారు. సతీ సమేతంగా పవన్ కల్యాణ్, నాగబాబుల ఇళ్లకు వెళ్లిన అల్లు అరవింద్.. వారికి నూతన వస్త్రాలు అందించి పెళ్లికి పిలిచారు. మార్చి 6న అల్లు శిరీష్ -నయనిక ఒకటి కానున్నారు. ఈ వేడుకకు ఇప్పటికే చిరంజీవికి ఆహ్వానం అందిన విషయం తెలిసిందే. ఇటీవలే పసుపు దంచే కార్యక్రమం జరిగింది. ఆ ఫొటోలను అల్లు అర్జున్ సతీమణి స్నేహ తన ఇన్‌స్టాలో పంచుకున్నారు. హైదరాబాద్‌లోనే వీరి పెళ్లి జరగనున్నట్లు తెలుస్తోంది. కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితులు ఈ వేడుకకు హాజరవుతారని సమాచారం. ఇక ఇటీవలే దుబాయ్‌లో ఫ్రెండ్స్ సర్కిల్‌కు బ్యాచ్‌లర్ పార్టీ ఇచ్చారు. అక్కడి నుంచి వచ్చాక ఫిబ్రవరి 20న అల్లు అర్జున్ హైదరాబాద్‌లో కుటుంబ సభ్యులకు, టాలీవుడ్ నటీనటులకు పార్టీ ఏర్పాటు చేశారు. ఈ వేడుకలో రామ్ చరణ్ దంపతులతో పాటు శ్రీలీల, మృణాల్, ఫరియా అబ్దుల్లా మరికొందరు సందడి చేశారు.





# ది ప్యారడైజ్ నుంచి
## ప్రోమో సాంగ్ విడుదల

నాని హీరోగా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న చిత్రం 'ది ప్యారడైజ్'. మోహన్‌బాబు కీలకపాత్రలో కనిపించనున్నారు. ఆగస్టు 21న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో దీని మొదటి పాటను విడుదల చేసేందుకు సిద్ధమయ్యారు. తాజాగా 'ఆయా షేర్' అనే సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. పూర్తి పాట ఫిబ్రవరి 24న రానుంది. అనిరుధ్ అందించిన సంగీతం జోష్ పెంచేలా కనిపిస్తోంది. ఇదిలావుంటే నేచురల్ స్టార్ నాని వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో ఫుల్ బిజీగా ఉన్నారు. 'ది ప్యారడైజ్'లో నాని పూర్తిగా కొత్త గెటప్‌లో, ఊర మాస్ క్యారెక్టర్‌లో కనిపించనున్నట్లు సమాచారం. ఈ పాత్ర కోసం ఆయన తన లుక్‌ను పూర్తిగా మార్చుకోవడం విశేషం. రగ్గ్ స్టైల్, ఇంటెన్స్ బాడీ లాంగ్వేజ్‌తో నాని మరోసారి మాస్ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తున్నాడని టాక్ వినిపిస్తోంది. 'దసరా'లో చూపించిన రా ఎనర్జీకి మించి ఈసారి మరింత పవర్‌ఫుల్ ప్రెజెన్స్






# ఓజి దర్శకుడితో నాని బ్లడీ రోమియో

'ఓజీ' ఫేమ్ సుజీత్ దర్శకత్వంలో నాని ఓ స్టైలిష్ యాక్షన్ డ్రామాకు శ్రీకారం చుట్టాడు. ఈ చిత్రానికి 'బ్లడీ రోమియో' అనే టైటిల్ ఖరారు చేసినట్లు ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీ, సుజీత్ సినిమాటిక్ యూనివర్స్ లో భాగమని సమాచారం. ఈ కాంబినేషన్ ప్రకటించగానే అభిమానుల్లో భారీ ఎ÷-జగైట్మెంట్ నెలకొంది. ఈ ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా బాలీవుడ్ సెన్సేషన్ తృప్తి డిమ్రి పేరును పరిశీలిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఆమె సందీప్ రెడ్డి వంగా- ప్రభాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న స్పిరిట్‌లో నటిస్తోంది. ఒకవేళ 'బ్లడీ రోమియో'లో కూడా ఆమె ఓకే అయితే, ఇది ఆమెకు రెండో తెలుగు సినిమా అవుతుంది. 'యానిమల్ ' చిత్రంతో నేషనల్ క్రష్‌గా గుర్తింపు తెచ్చుకున్న త్రిప్తి, నాని సరసన నటిస్తే ఆ ప్రాజెక్ట్‌కు మరింత క్రేజ్ రావడం ఖాయం అంటున్నారు సినీ విశ్లేషకులు. ఒకవైపు రా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్, మరోవైపు స్టైలిష్ యాక్షన్ డ్రామా ఇలా రెండు విభిన్న జానర్లలో నాని తన నటనా పరిధిని విస్తరించుకుంటున్నాడు. కంటెంట్‌కు ప్రాధాన్యత ఇచ్చే హీరోగా పేరు తెచ్చుకున్న నాని, ఈ రెండు సినిమాలతో మరోసారి తన రేంజ్‌ను నిరూపించుకునేందుకు సిద్ధమవుతున్నాడు. మొత్తానికి 'ది ప్యారడైజ్' మరియు 'బ్లడీ రోమియో' ప్రాజెక్ట్‌లు నాని కెరీర్‌లో కీలక మైలురాళ్లుగా నిలవనున్నాయా అన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. అధికారిక ప్రకటనలు వెలువడే వరకు ఈ క్రేజీ కాంబినేషన్‌లపై ఊహాగానాలు కొనసాగుతూనే ఉన్నాయి.




# త్రివిక్రమ్-వెంకి కాంబోలో ఎకె 47

టాలీవుడ్‌లో రాబోతున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం ఎకె 47' విక్టరీ వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్లకు మంచి స్పందన వస్తోంది. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్ బయటకు వచ్చింది. ఇప్పటివరకు 40 శాతం షూటింగ్ పూర్తవగా వెంకీ టీం దుబాయ్‌కు వెళ్లనుందట. 10 రోజులపాటు దుబాయ్‌లో సాగనున్న షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలను ప్లాన్ చేసిందట త్రివిక్రమ్ టీం. దుబాయ్‌లో వచ్చే సీన్లు సినిమాను ఎలివేట్ చేసేలా రిచ్‌గా ఉండబోతున్నాయని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ మూవీలో పాపులర్ తమిళ కమెడియన్ యోగిబాబు కూడా నటిస్తున్నట్టు తెలుస్తోండగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే సినిమా షూటింగ్ జూన్ కల్లా పూర్తి కానుందని సమాచారం.ఇప్పటికే 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' వంటి హిట్ చిత్రాలకు రైటర్ హీరో కాంబోగా కలిసి పనిచేసిన త్రివిక్రమ్-వెంకీ ఇప్పుడు డైరెక్టర్ హీరోగా మొదటిసారి చేతులు కలపడంతో సినిమాపై క్యూరియాసిటీ పెరిగిపోతుంది. ఇటీవల విడుదలైన టైటిల్ అనౌన్స్‌మెంట్, ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచేస్తున్నాయి.ఈ సినిమాలో కేజీఎఫ్ ఫేం శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా, నారా రోహిత్ కీలక పాత్రలో కనిపించనున్నాడు. ఈ మూవీని హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై ఎస్. రాధాకృష్ణ నిర్మిస్తున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తోపాటు క్రైం ఎలిమెంట్స్‌తో ఈ సినిమా ఉండబోతుందని తెలుస్తోంది.




# ఫిలింఫేర్ అవార్డ్స్ 2026

## అవార్డ్స్ తోనే కాదు గ్లామర్ లుక్ లో అదరగొట్టేసిన భామలు!

కొచ్చి వేదికగా జరిగిన ఫిలింఫేర్ అవార్డ్స్ సౌత్ 2026 వేడుక కళ్ళు మిరుమిట్లు గొలిపే గ్లామర్‌తో మెరిసిపోయింది. కొచ్చి వేదికగా జరిగిన ఫిలింఫేర్ అవార్డ్స్ సౌత్ 2026 వేడుక కళ్లు మిరుమిట్లు గొలిపే గ్లామర్‌తో మెరిసిపోయింది. మన దక్షిణాది తారలు కేవలం నటనతోనే కాదు, రెడ్ కార్పెట్ పై తమ ఫ్యాషన్ సెన్స్‌తో అందరినీ మంత్రముగ్ధులను చేశారు. ట్రెడిషనల్ చీరల నుండి మోడ్రన్ గౌన్ల వరకు ప్రతి లుక్ ఒక అద్భుతమే! అభిమానుల కేరింతలు, తారల మెరుపుల మధ్య ఈ రాత్రి సినీ చరిత్రలో ఒక మధుర జ్ఞాపకంగా నిలిచిపోయింది.







Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.